నవతెలంగాణ
ఆదిలాబాద్
గురువారం | జులై 11, 2024 | www.navatelangana.com
1

ప్రభుత్వ పాఠశాలకు రూ.28వేల విరాళం

నవతెలంగాణ-లోకేశ్వరం

మండలంలోని మన్మద్ పాఠశాలకు మైక్ సెట్ కోసం మహేందర్‌రెడ్డి రూ.16000, విద్యార్థులకు టై, బెల్ట్ ఐడీకార్డుల కోసం పీరాజీ, రఘుపతిరెడ్డి రూ.12000 బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. అనంతరం వారిని ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రకాంత్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు మల్కగౌడ్, గంగాధర్, దేవేందర్, రాజేందర్, సుధీర్ కుమార్, గోదావరి పాల్గొన్నారు.



రోడ్డు సమస్యను పరిష్కరించాలి

నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని నడంగూడ నుంచి చోర్గావ్, బాబేఝరి తదితర గ్రామాలకు రోడ్డు మంజూరు చేసి సమస్యను పరిష్కరించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు తుమ్రం సంతోష్, గ్రామస్తులు కోరారు. బుధవారం గ్రామాల వైపు వెళ్లే రోడ్డు, బ్రిడ్జిని పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి రోడ్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. భారీ వర్షానికి రోడ్డు, బ్రిడ్జి కొట్టుకుపోయిందని తెలిపారు. అత్యవసర పనులకు వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.



బడుల్లో ఏముంది..?

- ఆయా శాఖల ఉన్నతాధికారులతో ప్రత్యేక సర్వే
- సర్కారు బడులపై జిల్లా కలెక్టర్ స్పెషల్ ఫోకస్
- సమగ్ర సమాచారం సేకరిస్తున్న అధికారులు
- ప్రభుత్వ విద్య బలోపేతం దిశగా అడుగులు

సర్కారు బడుల్లో ఏం జరుగుతోంది.. పాఠాలు సక్రమంగా కొనసాగుతున్నాయా.. మౌళిక వసతులు అందుబాటులో ఉన్నాయా.. ఎంత మంది విద్యార్థులు ఉన్నారు..ఎందరు బడికి వస్తున్నారు..మధ్యాహ్న భోజనం ఎలా ఉంది..బడిబాటలో ఎంత మంది విద్యార్థులు చేరారు.. అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతి ఏమిటి..మరుగుదొడ్ల ఉన్నాయా తదితర వాటి పరిస్థితిపై జిల్లా అధికారులు ఆరా తీస్తున్నారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, కస్తూర్బా పాఠశాలల్లో తాజా పరిస్థితిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలుస్తోంది. విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న ఆయన సర్కారు బడుల్లో వాస్తవ పరిస్థితి తెలుసుకునేందుకు ప్రత్యేకంగా సర్వే చేయిస్తున్నారు. విద్యాశాఖ అధికారులతో కాకుండా వివిధ శాఖల ఉన్నతాధికారులకు ఈ బాధ్యతలు అప్పగించారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీతో పాటు మండలానికో ప్రత్యేక అధికారిని నియమించి ఈ సర్వే బాధ్యతలు అప్పగించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

సర్కారు బడులను బలోపేతం చేసే దిశగా సర్కారు అడుగులు వేస్తోంది. ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాలల పేరిట వివిధ రకాల మౌళిక వసతులు కల్పించేందుకు నిర్ణయించింది. ఇందుకు సంబంధించి నిధులు సైతం ఆయా పాఠశాలలకు విడుదల చేయడం.. ఈ పనులను స్వయం సహాయక సంఘాలకు అప్పగించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం బడుల్లో 90శాతం పనులు పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ పనులతో పాటు ఇది వరకే ఆయా బడుల్లో కొనసాగుతున్న రోజువారీ పనులను పర్యవేక్షించి అక్కడి వాస్తవ పరిస్థితులపై నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. దీంతో ఆయాశాఖల అధికారులు బడులకు వెళ్లి వివరాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. ప్రత్యేకంగా ఏడు అంశాల్లో నివేదిక రూపొందించిన అధికారులు వాటి ప్రకారం వివరాలు సేకరిస్తున్నారు. ప్రతి ఏటా విద్యాశాఖ నుంచి ఆయా వివరాలు సేకరిస్తున్నప్పటికీ ఇవి కాకుండా ఇతర శాఖల అధికారులతో సర్వే చేయించడం ఆసక్తి రేపుతోంది.

ఏడు అంశాల్లో సేకరణ..!

ఆదిలాబాద్ జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు 466 ఉండగా 23,677మంది విద్యార్థులు, ప్రాథమికోన్నత పాఠశాలలు 103 ఉండగా వీటి పరిధిలో 9348మంది, ఉన్నత పాఠశాలలు 109 ఉండగా వీటి పరిధిలో 23,508మంది విద్యార్థులున్నారు. జిల్లాలో 17 కస్తూర్బాగాంధీ పాఠశాలలు ఉండగా 4287మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. సర్కారు బడుల్లో ఉన్న సౌకర్యాలు, ఇతరాత్ర వసతులపై ఏడు అంశాల్లో వివరాలు సేకరిస్తున్నారు. విద్యార్థుల హాజరు.. ఉపాధ్యాయుల వివరాలతో పాటు వారి హాజరు వివరాలు, పరిపాలనపరమైన వివిధ రిజిస్టర్లు పరిశీలనతో పాటు ఇటీవల పదో తరగతి ఫలితాల వివరాలు సేకరిస్తున్నారు.



ఇటీవల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

వీటితో పాటు పాఠశాలల్లో తాగునీటి వసతి, టాయిలెట్స్, విద్యుద్దీకరణ సౌకర్యంతో పాటు మధ్యాహ్న భోజనం తీరుతెన్నులు, రోజువారీగా మెనూ పాటిస్తున్నారా లేదా అనేది తెలుసుకుంటున్నారు. మరోపక్క తాజాగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద చేపట్టిన పనుల పురోగతిని తెలుసుకుంటున్నారు. మరోపక్క పాఠశాల వాతావరణం ఎలా ఉంది..పరిసరాల పరిశుభ్రత, కిచెన్‌షెడ్లు తదితర వాటిపైనా వివరాలు తీసుకుంటున్నారు. విద్యార్థులకు పాఠ్య, నోటు పుస్తకాలు ఇచ్చారా లేదా సమరూప దుస్తుల సమాచారంతో పాటు పాఠశాలల్లో క్రీడా సామగ్రి, ఇది వరకు అందజేసిన కేయాన్‌ల పరిస్థితిపై నివేదిక రూపొందించనున్నారు. వీటిని ఆయా పాఠశాలల వారీగా నివేదిక రూపంలో పొందుపర్చి జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందించనున్నట్లు తెలిసింది.



కేజీబీవీని సందర్శించి పరిశీలిస్తున్న అధికారి వెంకటేశ్వర్లు

అభివృద్ధి దిశగా అడుగులు..?

సర్కారు బడుల బలోపేతం..నాణ్యమైన విద్య అందించేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలుస్తోంది. విద్యాశాఖ ద్వారా కాకుండా ఇతర శాఖల అధికారులను ప్రత్యేకంగా నియమించి ఈ సర్వే చేపట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది. బడుల్లో వాస్తవ పరిస్థితిని తెలుసుకునేందుకు ఈ సర్వే చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ సర్వే ద్వారా ఏ పాఠశాలలో ఏయే సౌకర్యాలు ఉన్నాయి.. లోపాలు ఎక్కడ ఉన్నాయో స్పష్టంగా తెలిసే అవకాశం ఉంటుంది. దీంతో లోపాలు ఉన్న వాటిని సరిదిద్దే దిశగా నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. జిల్లా కలెక్టర్ స్పెషల్ ఫోకస్ పెట్టడంతో సర్కారు బడుల్లో అవసరమైన సౌకర్యాలు సమకూరేందుకు ఆస్కారం ఉంటుందని పలువురు ఉపాధ్యాయులు చెబుతున్నారు. పేద విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్య లభించేందుకు అవకాశం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

అంటువ్యాధులపై నిఘా పెంచాలి



నవతెలంగాణ-సారంగాపూర్

వర్షాకాలంలో ప్రబలే డెంగ్యూ, మలేరియా ఇతర అంటువ్యాధులపై మరింత నిఘా పెంచాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ధనరాజ్ అన్నారు. బుధవారం పీహెచ్‌సీలో వైద్యారోగ్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి మంగళ, శుక్రవారాల్లో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల్లో మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. పర్యవేక్షక సిబ్బంది నిరంతరం గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి ఆశా, ఏఎన్ఎంల పనితీరును పర్యవేక్షించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ రాజేందర్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమోహన్‌గౌడ్, సరస్వతి పాల్గొన్నారు.

రమేష్ రాథోడ్ ఆశయాలు నెరవేర్చాలి



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ ఆశయాలు నెరవేర్చాలని మాజీ సర్పంచ్ రాథోడ్ రాంచందర్, జాదవ్ లకన్, బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు రాధిక రాథోడ్ అన్నారు. బుధవారం బంజారా సంఘం ఆధ్వర్యంలో రమేష్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం సీనియర్ నాయకురాలు రాథోడ్ రాధాబాయి, బంజారా యువసేన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ సంజీవ్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీకాంత్ నాయక్, బీజేపీ మండల అధ్యక్షుడు రాజలింగు, సామాజిక కార్యకర్త విశాల్ పాల్గొన్నారు.

జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా



నవతెలంగాణ-బోథ్

జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఎంపీ గోడం నగేష్ అన్నారు. సొనాలలో బిజెపి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఎంపీగా గెలుపొందిన నగేష్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ జిల్లా ప్రజలు తనపై నమ్మకంతో భారీ మెజారిటీతో గెలిపించినందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లాను కేంద్ర నిధులతో అభివృద్ధి చేస్తానని అన్నారు. బోథ్ ప్రాంతంలో అనేక గ్రామాలకు విద్యుత్, రోడ్డు సౌకర్యాలు తన హయంలోనే జరిగాయన్నారు. ముఖ్యంగా అంతర్రాష్ట్ర రహదారికి రూ.36 కోట్లు కేంద్ర నిధులు మంజూరు చేసి నిర్మించడం జరిగిందన్నారు. నిగిని, సొనాల బైపాస్ రోడ్డు, అజ్జర్‌వజ్జర్ గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్, తాంసి జడ్పీటీసీ రాజు, నాయకులు జివి.రమణ, మాధవ్‌రావు అమ్టే, మండల కన్వీనర్ బోరే రవీందర్, నాయకులు రాజేశ్వర్, సుభాష్ సూర్య, కదం ప్రశాంత్ పాల్గొన్నారు.

విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండాలని, తద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించాలని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం క్లినికల్ సైకాలజిస్ట్ శ్రీకాంత్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యం పట్ల స్పష్టంగా ఉండాలని, అందుకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని అన్నారు. కేవలం మార్కులు మాత్రమే విద్యార్థి భవిష్యత్తును నిర్ణయించవని, పరిపూర్ణమైన ఆలోచన విధానంతో ముందడుగు వేయాలని సూచించారు. చిన్నచిన్న అడ్డంకులకే బెదిరిపోవద్దని సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, సోషల్ వర్కర్ చిరంజీవి, విద్యార్థులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న
- కలెక్టరేట్ ఎదుట డిమాండ్స్ డే
- పాల్గొన్న వివిధ రంగాల కార్మికులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికులందరికీ కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బండి దత్తాత్రి, అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు కె.సునీత డిమాండ్ చేశారు. బుధవారం డిమాండ్స్ డే సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, గ్రామపంచాయతీ, మున్సిపల్ వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిందని, గత పదేళ్లుగా సాగించిన సంస్కరణలు, ప్రైవేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేసేందుకు కోరుకుంటోందని విమర్శించారు. ఎన్నికల ఫలితాలు వెలుబడిన వెంటనే 4 లేబర్ కోడ్‌లను అమలు చేస్తామని బిజెపి ప్రభుత్వం ప్రకటించిందని, బొగ్గు బ్లాకుల వేలానికి పూనుకుందని తెలిపారు. పదేళ్లుగా బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జాయింట్ ప్లాట్ ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్(కార్మిక సంఘాల ఐక్య వేదిక), సయుక్త కిసాన్ మోర్చా (రైతు సంఘాల ఐక్య వేదిక) ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు జరిగాయన్నారు. ఈ పోరాటాల పట్ల మోదీ ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించిందన్నారు.

కాంగ్రెస్ హామీలు ఏమయ్యాయి..?

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టి ఆరు నెలలు గడిచాయని, ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామీలు ఏమయ్యాయని నాయకులు ప్రశ్నించారు. కార్మిక సమస్యలపై కనీసం చర్చ కూడా చేయడం లేదని మండిపడ్డారు. ఈ కాలంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పారిశ్రామికవేత్తలు, ఐటి అధిపతులు, ఫార్మా యజమానులతో పాటు మధ్యతరగతి పరిశ్రమల యజమానులు, పెద్దపెద్ద కాంట్రాక్టర్లతో అనేకసార్లు సమావేశం జరిపారు కానీ కార్మిక సంఘాలకు 6నెలలుగా కనీసం అపాయింట్‌మెంట్ కూడా కూడా ఇవ్వడం లేదన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బిజెపి బాటలోనే పయనిస్తోందన్నారు. స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, ఆశా వర్కర్లకు పరీక్ష రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిఓ నెం.5ని సవరించాలని, మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు హయ్యర్ పెన్షన్ చెల్లించాలని,, కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అగ్గిమల్ల స్వామి, లింగాల చిన్నన్న, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.నవీన్‌కుమార్, అంగన్వాడీ యూనియన్ నాయకులు సునీత, సుభద్ర, కళావతి, పంచశీల, లక్ష్మి ఆశా యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సైతం శోభ, ఎం.సుజాత, నాయకులు లక్ష్మీపార్వతి, జ్యోతి, మీన, ఆశ, సుజాత, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా నాయకులు, కిరణ్, సోనేరావ్, సుందర్, శంకర్, దశరథ్, మున్సిపల్ జిల్లా అధ్యక్షులు జనార్దన్, హజ్జు, శ్యాం, సంతోష్, రవి పాల్గొన్నారు.



మున్నూరు కాపు సంఘ అభివృద్ధికి కృషి



నవతెలంగాణ-బోథ్

మున్నూరు కాపు సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్సీ దండె విఠల్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం సొనాల మండల కేంద్రంలో మున్నూర్ కాపు సంఘం భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ మున్నూరు కాపులు ఐక్యంగా ఉంటూ అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈసారి రాష్ట్ర శాసనసభలో ముగ్గురు ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీల ప్రాతినిధ్యం మాత్రమే ఉందన్నారు. రాజకీయపరంగా మున్నూరు కాపులు ఎదగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఎంపీ తన నిధుల కింద రూ.10లక్షలు, ఎమ్మెల్సీ దండె విఠల్ రూ.10 లక్షలు, ఎమ్మెల్యే తన నిధులతో రూ.10లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, సాజన్, రామాలయ చైర్మన్ జివి.రమణ, మాజీ జడ్పీటిసి జుట్టు అశోక్, మల్లెపూల నర్సయ్య, సుధాకర్, రాజు పాల్గొన్నారు.

నెంబర్ ప్లేట్ లేని 321 వాహనాలు సీజ్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వారం రోజులుగా నెంబర్ ప్లేట్ లేని 321 వాహనాలను గుర్తించి తాత్కాలికంగా సీజ్ చేసి రిజిస్ట్రేషన్ ఆధారంగా నెంబర్ ప్లేట్లను ఏర్పాటు చేసి, జరిమానా విధించి విడిచిపెట్టామని డీఎస్పీ జీవన్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు ప్రకారం నెంబర్ ప్లేట్లను అమర్చాలని ఎస్పీ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగానే బుధవారం పట్టణంలోని కుమురం భీం చౌక్‌లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. 50 నెంబర్ ప్లేట్ లేని వాహనాలను గుర్తించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ తరచూ కావాలనే నెంబర్ ప్లేట్ లేకుండా తిరిగే వాహనదారుదారులపై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేస్తామని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించబడిన నెంబర్ ప్లేట్లను వాడాలని సూచించారు. ఎవరైన కావాలని నెంబర్లను తప్పుగా రాయిస్తే వాహనాన్ని సీజ్ చేసి చీటింగ్, ఫోర్జరీ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ స్పెషల్ ఆపరేషన్‌లో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రణయ్‌కుమార్, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

ఎన్ని ఎకరాలకు ఇవ్వాలి..ఎవరికి ఇవ్వాలి..!

- రైతు భరోసాపై క్షేత్రస్థాయిలో ప్రజాభిప్రాయ సేకరణ
- హాజరుకానున్న డిప్యూటీ సీఎం..నలుగురు మంత్రులు
- నేడు ఉట్నూర్‌లో ఉదయం 10.30గంటలకు ప్రారంభం
- ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుభరోసా పథకంపై మంత్రివర్గ ఉప సంఘం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనుంది. క్షేత్రస్థాయిలో రైతుల అభిప్రాయాలు తీసుకొని ఈ పథకం విధి విధానాలు రూపొందించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో చేపడుతున్న ఈ కార్యశాలలో భాగంగా గురువారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనూ చేపట్టేందుకు సిద్ధమైంది. ఉమ్మడి నాలుగు జిల్లాలకు అనువైన ప్రాంతమైన ఉట్నూర్‌లో ఈ కార్యక్రమం ఏర్పాటుచేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఈ కార్యశాలకు కుమురంభీం కాంప్లెక్స్ వేదిక కానుంది. ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు క్షేత్రస్థాయిలో రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తీసుకోనున్నారు. గత ప్రభుత్వం రైతుబంధు పేరిట రైతులకు ఎకరానికి రూ.5వేల చొప్పున రెండు విడతల్లో రూ.10వేల పెట్టుబడిసాయం అందించింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఎకరానికి రూ. 7500 చొప్పున రెండు విడతల్లో ఏడాదికి రూ.15వేల చొప్పున అందజేయాలని నిర్ణయించింది.

డిప్యూటీ సీఎం..మంత్రుల రాక

రైతు భరోసాపై రానున్న విధి విధానాలు రూపొందించేందుకు ప్రభుత్వం నియమించిన మంత్రివర్గ ఉప సంఘంలో సభ్యులైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో పాటు ఉమ్మడి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్క హాజరుకానున్నారు. రైతులతో నేరుగా మాట్లాడి రైతు భరోసాపై చర్చించనున్నారు. ఎన్ని ఎకరాల వరకు అందజేస్తే బాగుంటుంది..ఎవరిని అర్హులుగా గుర్తించాలి.. తదితర విషయాలను రైతుల నుంచి సమాచారం సేకరించనున్నట్లు తెలిసింది. మెజార్టీ రైతులు వెలిబుచ్చిన అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని రానున్న బడ్జెట్ కంటే ముందుగానే ఈ పథకం విధి విధానాలు రూపొందించనున్నట్లు తెలుస్తోంది. జిల్లాకు మంత్రివర్గ ఉప సంఘం రాక నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు బుధవారం కేబీ కాంప్లెక్స్ ప్రాంగణాన్ని పరిశీలించారు. కార్యశాల నిర్వహించే సమావేశం హాలుతో పాటు హెలిప్యాడ్, తదితర వసతుల కల్పనను పరిశీలించారు. అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.



అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం అందజేయాలి

నవతెలంగాణ-లోకేశ్వరం

మండలంలోని బిలోలి గ్రామ అంగన్వాడీ కేంద్రాన్ని బుధవారం పంచాయతీ కార్యదర్శి ప్రత్యూష తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెనూ ప్రకారం పిల్లలకు భోజనం పెట్టాలని సూచించారు. పిల్లలకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందజేయాలన్నారు. వర్షాకాలంలో పిల్లలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు శాంత, తిరుమల ఉన్నారు.

ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలి

నవతెలంగాణ-జైనథ్



కొద్దిపాటిగా అనారోగ్యమనిపించిన ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలు చేయించుకోవాలని పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ నైనత అన్నారు. బుధవారం మండలంలోని బెల్గాం గ్రామంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని 40 మంది రోగులకి స్క్రీనింగ్ చేసి మందులను పంపిణీ చేశామన్నారు. అదే విధంగా గర్భిణీలకు పరీక్షించడం జరుగుతుందన్నారు. జ్వరాలతో బాధపడుతున్న రోగులకి బ్లడ్ శాంపిల్స్ తీసుకొని రక్త పరీక్షకు పంపించామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.

మండల విద్యాధికారి బాధ్యతలు అప్పగించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



జిల్లాలోని మండల నోడల్ అధికారులకు మండల విద్యాధికారి బాధ్యతలు అప్పగించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు ఆడే నూర్ సింగ్ అన్నారు. ఈ విషయమై బుధవారం కలెక్టర్ రాజర్షి షాను కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని ఏంఈఓలకు ఒకటి కంటే ఎక్కువ మండలాలు ఇన్‌చార్జీ ఉండడం వలన పనిభారం ఎక్కువ అవుతుందన్నారు. దీని వల్ల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ర నవీన్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జాదవ్ ప్రకాష్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మొక్కలే జీవకోటికి జీవనాధారం

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు
- కలెక్టర్‌తో కలిసి మొక్కలు నాటిన ఎమ్మెల్యే



ఇంద్రవెల్లి : మొక్కలు నాటి నీరు పోస్తున్న కలెక్టర్ రాజర్షి షా, పక్కన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, డీఎఫ్ఓ

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

జీవకోటికి మొక్కలు, చెట్లు జీవన ఆధారమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం మండలంలోని ఐకేపీ ఆవరణతో పాటు హర్కపూర్ తండా గ్రామంలో కలెక్టర్ రాజర్షిషా, డీఎఫ్ఓ ప్రశాంత్ బాజీరావు పాటిల్, జిల్లా అధికారులతో కలసి వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. ఇంటి ఆవరణతో పాటు ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల ఆవరణలలో మొక్కలను నాటాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పచ్చదనాన్ని పెంపొందించేందుకు వనమహోత్సవ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలను నాటాలని సూచించారు. భావితరాలు ఆరోగ్యకరమైన జీవనాన్ని గడపాలంటే ప్రాణ వాయువు అందించే మొక్కలను, చెట్లను నాటాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. బాధ్యత ఒక్క మొక్కను నాటాలన్నారు. అది వృక్షమై స్వేచ్ఛమైన గాలితో పాటు పండ్లను అందజేస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ ఖుష్బు గుప్తా, డీఆర్‌డీఓ సాయన్న, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కడెం : వనాలతోనే మానవాళి మనుగడ ఉంటుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సంపద వనంలో వన మహోత్సవంలో భాగంగా డీఆర్డీఓ విజయలక్ష్మితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు నాటుతున్న మొక్కలే రేపటి వృక్షాలుగా ఎదిగి భావితరాలకు నాణ్యమైన ఆక్సిజన్‌ను అందిస్తాయన్నారు. ప్రతి ఒక్కరు గ్రామంలో మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుజాత రెడ్డి, మండల అధ్యక్షుడు తుమ్మల మల్లేష్ యాదవ్, మాజీ మండల అధ్యక్షులు గొల్ల వెంకటేష్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బరుపటి రమేష్, నిర్మల్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు దుర్గ భవాని, పట్టణ అధ్యక్షులు వాజీద్ ఖాన్, మాజీ జడ్పీటీసీ తక్కల సత్యనారాయణ, మండల సీనియర్ నాయకులు పడగల భూషణ్, తాళ్లపెల్లి రమేష్, బాబ్లు, రహీం పాల్గొన్నారు.



కడెం

దస్తురాబాద్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా అధికారులు, పార్టీ నాయకులతో కలసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పచ్చదనాన్ని పెంపొందించేందుకు వన మహోత్సవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. అనంతరం కల్యాణ లక్ష్మీ చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. త్వరలో రూ.లక్షతో పాటు తులం బంగారం అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్తులున్నారు.



దస్తురాబాద్

లోకేశ్వరం : ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని రక్షించాలని గంగపుత్ర సంఘం మహిళ అధ్యక్షురాలు తోకల ముత్తవ్వ కోరారు. బుధవారం మండలంలోని రాజుర గ్రామంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మహిళలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షురాలు సరస్వతి మాట్లాడుతూ

కాలుష్య నియంత్రణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు పోసాని పాల్గొన్నారు.

సిరికొండ : ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించుకొవాలని డీఎల్‌పీఓ, మండల ప్రత్యేక అధికారి ఫణిందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సీజనల్ వ్యాధులపై సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో సానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు. పచ్చదనం, పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ సంతోష్, ఏపీఓ భీంరావ్, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులున్నారు.

జిల్లాభివృద్ధికి ఐక్య పోరాటం నిర్వహిస్తాం

- జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నమొల్ల కిరణ్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా సమగ్రాభివృద్ధికి కలిసివచ్చే రాజకీయ పార్టీలు, సామాజిక, ప్రజాసంఘాలు మేధావులతో ఐక్య వేదిక నిర్మించి బలమైన ఐక్య పోరాటాలను నిర్వహిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నమొల్ల కిరణ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న పార్టీ తెలంగాణ రాష్ట్ర విస్తృత సమావేశంలో జిల్లా ప్రతినిధిగా హాజరై మాట్లాడారు. జిల్లా అక్షర క్రమంలో ముందున్నా అభివృద్ధిలో వెనకబడి ఉందన్నారు. పుష్కలమైన వనరులున్నా పాలకుల నిర్లక్ష్యం, మోసాల ఫలితంగా అభివృద్ధికి దూరంగా నెట్టివేయబడిందన్నారు. ఎన్నికల సందర్భంలో అనేక హామీలు ఇస్తూ గెలిచాక మరుస్తున్న పరిస్థితి ఉందన్నారు. కేంద్ర బీజేపీ గెలిస్తే సీసీఐ పరిశ్రమను పునరుద్ధరిస్తామని, యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని హామీనిచ్చి అమలుచేయలేదని, ఏరోడ్రమ్ ఏర్పాటుకు భూమి ఉన్నా నిర్మాణం చేపట్టడం లేదన్నారు. ఆదిలాబాద్ నుండి ఆర్మూర్ వరకు రైల్వేలైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అనేకమార్లు పంపుతున్నా నిధులు కేటాయించకపోవడంతో పనులు ప్రారంభం కావట్లేదని తెలిపారు. సీసీఐ, టెక్స్‌టైల్, అటవీ ఆధారిత పరిశ్రమలు ప్రారంభమైతే జిల్లా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఎన్నికల్లో జిల్లాకు హామీ ఇచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, కార్యదర్శి వర్గ సభ్యులు లంకారాఘవులు, పూసం సచిన్, తొడసం భీంరావు పాల్గొన్నారు.

పునరావాస కుటుంబాలను ఆదుకుంటాం



నవతెలంగాణ-ఉట్నూర్

కవ్వాల్ టైగర్ రిజర్వ్ పునరావాస కుటుంబాలకు ఆప్షన్-2 ప్రకారంగా అందాల్సిన వ్యవసాయ యోగ్యమైన భూములకు పట్టాలు ఇప్పించేలా కృషి చేస్తానని కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణక్క తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఆమె క్యాంపు కార్యాలయంలో కొత్త మద్దిపడగ పునరావాస గ్రామానికి చెందిన ఆదివాసులు కలిసి వినతిపత్రం అందించారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్ పునరావాసంలో భాగంగా కడెం మండలంలోని మైసంపేట్, రాంపూర్ గ్రామాల నుండి కొత్త మద్దిపడగ గ్రామ శివారులో ఏర్పాటు చేసిన పునరావాస గ్రామానికి తరలించారన్నారు. రావాల్సిన పరిహారం ప్రకారంగా ఆప్షన్ -2 లబ్దిదారులకు పక్కా ఇండ్లు, వ్యవసాయ యోగ్యమైన భూములను ఇవ్వాల్సి ఉందని, పక్క ఇండ్లను మాత్రమే ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ పునరావాస గ్రామస్తులకు పంపిణీ చేసే వ్యవసాయ భూములను ఇటీవలే తాను సందర్శించానని, ఆ భూములను వ్యవసాయానికి అనుకూలంగా తయారు చేసి, హద్దు రాళ్ల ఏర్పాటు చేయటానికి అధికారులతో మాట్లాడుతానని పేర్కొన్నారు. ప్రతి లబ్ధిదారునికి వ్యవసాయ బావి, విద్యుత్తు కనెక్షన్, నీటి పంపులు వెంటనే ఏర్పాటు చేసి పట్టాలు ఇచ్చేలా మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని ప్రతి ఒక్కరిని ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో మద్దిపడగ పునరావాస గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలున్నారు.

పరిశుభ్రతను పాటించాలి



నవతెలంగాణ-ఉట్నూర్

గ్రామంలో పరిశుభ్రతను పాటించాలని డీఎల్‌పీఓ ప్రభాకర్ అన్నారు. మండలంలోని లక్షెటిపేట, హీరాపూర్ గ్రామపంచాయతీలను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రతి ఇంట్లో పరిశుభ్రతను పాటించాలన్నారు. వర్ష కాలంలో డెంగ్యూ, మలేరియా లాంటి రోగాలు ఎక్కువగా ప్రబలుతాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో లక్షెటిపేట, హీరాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శులు కె.శ్రీనివాస్, వినోద్, సిబ్బంది ఉన్నారు.

నేడు రైతు భరోసాపై అభిప్రాయాల సేకరణ

- హాజరు కానున్న మంత్రులు
- హెలిప్యాడ్, మీటింగ్ హాల్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్



నవతెలంగాణ-ఉట్నూర్

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో ఒక్కటైన రైతు భరోసాను అమలు చేయడానికి రైతుల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నారు. ఇందులో భాగంగానే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు రైతుల అభిప్రాయాల సేకరణకు గురువారం ఉట్నూర్‌కు రానున్నారు. ఇక్కడి కేబీ కాంప్లెక్స్‌లో రైతులతో సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు బుధవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, కలెక్టర్ రాజర్షీ షాలు సమావేశ స్థలంతో పాటు హెలిప్యాడ్‌ను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు భరోసా పథకంపై రైతుల అభిప్రాయ సేకరణకు మంత్రివర్గం ఉట్నూర్‌కు రానుందని తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సమావేశం ఉంటుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కలెక్టర్ రాజర్షీ షా మాట్లాడుతూ రైతు భరోసా పథకంపై అభిప్రాయాల సేకరణకు గురువారం ఉమ్మడి జిల్లా స్థాయిలో వర్క్‌షాప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సురేందర్ రావు, అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, డీఎస్పీ నాగేందర్, ఆర్డీఓ జీవాకార్ రెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ దిలీప్ కుమార్, సంబంధిత అధికారులున్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి



నవతెలంగాణ-తాంసి

వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండడంతో పాటు రోగాలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని భీంపూర్ పీహెచ్‌సీ వైద్యులు తెలిపారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో డ్రై డే, జాతీయ కీటక జనిత ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మండలంలోని రాజులవాడీ గ్రామంలో నిర్వహించారు. ఆరోగ్య సిబ్బంది క్లోరినేషన్ చేసిన నీటిని, కాచి చల్లార్చిన నీటిని తాగడానికి వినియోగించాలని సూచించారు. పరిసరాలలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. నిల్వ నీటిపై మూతలను ఉంచాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డా.నిఖిల్ రాజ్, మండల ఆరోగ్య విస్తీర్ణాధికారి లింగంపల్లి జ్ఞానేశ్వర్, పర్యవేక్షకులు బి.గంగాధర్, ఎంఎల్‌హెచ్‌పీ ఎ.సాహితి, పంచాయతీ కార్యదర్శి ఎ.నితిన్, ఆరోగ్య కార్యకర్త డి.సుజాత, అంగన్‌వాడీ టీచర్ మనీష, ఆశా కార్యకర్తలు శశికళ, రేఖ, రోజ, అనసూయ, కవిత, గణేష్, రవి, అశోక్ పాల్గొన్నారు.

మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



నవతెలంగాణ-భైంసా

మాయ మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని బీజేపీ మహిళా మోర్చా అసెంబ్లీ కోకన్వీనర్ సిరం సుష్మా రెడ్డి డిమాండ్ చేశారు. మహిళా మోర్చా ఆధ్వర్యంలో బుధవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఏడు నెలలుగా మాయమాటలతో కాలం వెళ్లదీస్తున్నారని, ఫ్రీ బస్సు తప్ప మహిళలకు చేసిందేమీ లేదన్నారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ.2,500, పింఛన్లను రూ.2000 నుండి రూ.4000లకు పెంచాలన్నారు. అదేవిధంగా కల్యాణ లక్ష్మి పథకం కింద రూ.లక్ష, తులం బంగారం ఇవ్వాలన్నారు. కళాశాలకు వెళ్లే బాలికలకు స్కూటీలు, రూ.5 లక్షల విద్యార్థి కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేనిపక్షంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామన్నారు. అనంతరం ఆర్డీఓ కోమల్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఇందులో ముథోల్ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు దీపాళి, భైంసా పట్టణ అధ్యక్షురాలు ప్రమీల, నాయకులు శారదా పాల్గొన్నారు.

ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వైద్య ఆరోగ్యశాఖలోని 2వ ఏఎన్ఎం, అర్బన్ ఏఎన్ఎం, ఈసీ ఏఎన్ఎం, ఎన్‌హెచ్ఎం, 104 ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కరించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆల్ ఇండియా డిమాండ్స్ డే సందర్భంగా జిల్లాలోని వివిధ యూపీహెచ్‌సీ, పీహెచ్‌సీల ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ 16 సంవత్సరాల నుండి కాంట్రాక్టు పద్ధతిలో చాలిచాలని వేతనాలతో పనిచేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్.హెచ్ఎమ్ ఉద్యోగుల కోసం రూ.630 కోట్లు కేటాయించిన బడ్జెట్‌ను రిలీజ్ చేయకపోవటంతో ఉద్యోగులకు సకలంలో వేతనాలు అందటం లేదన్నారు. వైద్య ఆరోగ్యశాఖలోని కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పుష్పాల, ఆనంద బాయి, తులసి, ప్రశాంత్ దేశ్పండే, కిరణ్, సురేందర్, శ్రీనివాస్, దేవుబాయ్, లక్ష్మి, పుష్ప, రమాదేవి, అన్నపూర్ణ, దత్తు, సునీతా పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-సారంగాపూర్

మండల కేంద్రానికి చెందిన లక్ష్మీపతి (55) ఇటీవల అనారోగ్యంతో మరణించారు. బుధవారం నవ భారత్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం ప్రకటించారు. అనంతరం సొసైటి ఆధ్వర్యంలో రూ.10 వేలు ఆర్థిక సాయం అదజేశారు. సొసైటి సభ్యులను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో నవభారత్ వేల్ఫర్ సొసైటీ సభ్యులున్నారు.

ఎంపీ గోడం నగేష్‌కు సన్మానం

నవతెలంగాణ-నార్నూర్

ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్‌ను బుధవారం జిల్లా కేంద్రంలో మండల బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీగా గెలవడంతో ఆయనను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం మండలోని పలు గ్రామాల్లో ఉన్న రోడ్డు, నీటి సమస్యలను వివరించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో నీటి సమస్య ఎక్కువ ఉండటంతో రోగులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. సమస్యను పరిష్కరించాలని కోరారు. ఇందులో బీజేపీ నాయకులు రాథోడ్ బిక్కు, పెందోర్ దాదిరావ్, సెడ్మకి భీంరావ్, కుంరం చతుర్ సావ్, పెందోర్ సుంగు,కుంర ధన్‌రాజ్, కొట్నాక్ శ్రీరాం, యశ్వంత్ ఉన్నారు.



ఖండాలలో సికిల్ సెల్ క్యాంప్



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

మండలంలోని ఖండాల గ్రామపంచాతీ కార్యాలయంలో సికిల్ సెల్ ఆభా కార్డ్ ఇమ్యూనైజేషన్ క్యాంప్‌ను నిర్వహించారు. ఇందులో పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించడంతో టీకాలు వేశామని వైద్యులు సర్వారాజ్ తెలిపారు. వర్ష కాలంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎలాంటి అనారోగ్యం అనిపించిన సమీపంలోని ప్రభుత్వ దవాఖనాలో చూపించుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ బొమ్మెత సుభాష్, ఎంఎల్‌హెచ్‌పీ మోహిజోద్దీన్, ఆరోగ్య కార్యకర్త రాథోడ్ చంద్రకళ, ఆశా బిజ్జుబాయి, అంగన్‌వాడీ కార్యకర్త సుశీల పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

గ్రూప్-1 మెయిన్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలని ఆదిలాబాద్ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రూప్-1 మెయిన్స్‌కు అర్హత కలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో స్టడీసర్కిల్.సీజీజీ.జీఓవీ.ఇన్ వెబ్ సైట్‌లో ఈనెల 19 వరకు దరఖాస్తు చేసుకోవలని పేర్కొన్నారు. 22 నుండి శిక్షణ ప్రారంభమవుతుందని, 75 రోజుల పాటు హైదరాబాద్‌లో 150 మందికి, ఖమ్మంలో 150 మందికి ఉంటుందని తెలిపారు. ఉమ్మడి జిల్లా అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

యువత లక్ష్య సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-కెరమెరి



యువత లక్ష్య సాధనకు కృషి చేయాలని ఎస్సై గుంపుల విజయ్ కుమార్ అన్నారు. నెహ్రూ నగర్‌కు చెందిన రాహుల్ అగ్ని వీర్‌లో ఎంపిక కావడంతో మంగళవారం రాత్రి యువకుడిని శాలువతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువకులు మాచర్ల రాహుల్‌ను ఆదర్శంగాతీసుకోవాలని సూచించారు. దేశ సేవలో రాణించేల యువత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలన్నారు. అలాంటి వారికి తన సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ఉత్తమ్ నాయక్, పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన వాసవి క్లబ్ సభ్యులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లాకు నూతనంగా వచ్చిన ఎస్పీ డీవీ శ్రీనివాసరావును ఆసిఫాబాద్ వాసవి క్లబ్ సభ్యులతో పాటు ఆర్యవైశ్య సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వివిధ రకాల వ్యాపారస్తుల సమస్యలు ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిసింది. ఎస్పీని కలిసి సన్మానించిన వారిలో మంచిర్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీనివాస్, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిలువేరు వెంకన్న, మాజీ డైరెక్టర్ గుండా వెంకన్న, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ బాల సంతోష్, అడిషనల్ జాయింట్ సెక్రెటరీ ఎకరాల శ్రీనివాస్, అంతర్జాతీయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వేణుగోపాల్, ఆసిఫాబాద్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గుండా ప్రమోద్, వాసవి క్లబ్ కోశాధికారి చిలువేరు శ్రీధర్ పాల్గొన్నారు.

ఎరువుల కొరత లేకుండా చర్యలు

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో వ్యవసాయ రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ రైతులకు ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రావుతో కలిసి ఎరువుల నిల్వ, సుబాబుల్, ఇంక్యులిప్టస్ మొక్కల పెంపకం ద్వారా అధిక లాభాల సాధనపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో ఎరువులు, పిచికారి మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఆగ్రో, డీసీఎంఎస్, ప్యాక్స్ ద్వారా రైతులు ఎరువులు పంపిణీ చేయాలన్నారు. తనిఖీల సమయంలో రిజిస్టర్లు నమోదు చేసిన నిలువ, గోదాంలో ఉండే నిలువ ఒకేలా ఉండాలని, రైతులకు విక్రయించిన ఎరువుల వివరాలు, ఎరువుల నిల్వ వివరాలు ప్రతిరోజు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. రైతులకు తమకు చెందిన వ్యవసాయ భూమి, ఖాళీ స్థలాలు, చేల గట్లపైన సుబాబుల్, ఇంక్యులిప్టస్ మొక్కలు నాటడం ద్వారా పొందే లాభాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఔత్సాహిక రైతులను ప్రోత్సహించాలని, అధిక ఆదాయం పొందే విధంగా కృషి మిత్ర, డ్రోన్ మిత్రల సహకారం తీసుకోవాలని, ఆర్ఓఎఫ్ఆర్, పట్టాదారులు మరణించిన వారి వివరాలను సేకరించి నివేదిక అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, వ్యవసాయ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

లయన్ క్లబ్ సంస్థాపన మహోత్సవం



నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) భవనంలో బుధవారం కాగజ్‌నగర్ 15వ లయన్స్ క్లబ్ సంస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ప్రోగ్రాం చైర్పర్సన్ డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెకండ్ వైస్ డిస్ట్రిక్ గవర్నర్ 3202 సంస్థాపన చేశారు. కాగజ్‌నగర్ (కొత్తపేట్) లయన్స్ క్లబ్ అధ్యక్షుడుగా రతన్ గైన్, కార్యదర్శిగా లయన్ అరుణ్ కుమార్ లోయా, కోశాధికారిగా లయన్ రవివర్మలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు లయన్ రతన్ గైన్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులమంతా ఐక్యతతో పనిచేసి సామాజిక సేవలందిస్తామని తెలిపారు. లయన్స్ నూతన పాలకవర్గ సభ్యులను తోటి సభ్యులను శాలువలతో సత్కరించారు. కార్యక్రమంలో లయన్ డిస్ట్రిక్ క్యాబినెట్ ట్రెజరర్ ఇరుకుల్లా ఆనంద్, రీజియన్ చైర్పర్సన్ లయన్ అరికిల్ల రాజయ్య, జోన్చైర్పర్సన్ శంకర్, అదనపు చైర్మన్ లయన్ కటుకూరి సత్యనారాయణ, సభ్యులు పెద్దపల్లి కిషన్‌రావు, లయన్ వెంకట్, లక్ష్మణ్, పూర్వ అధ్యక్షుడు పి.నాగేష్, కోశాధికారి పునీత్, పూర్వ జోన్ చైర్పర్సన్ లయన్ డాక్టర్ అనిత, డాక్టర్ విదాసాగర్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో పెరుగుతున్న సీజనల్ వ్యాధులపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి తుకారం బట్ అన్నారు. కలెక్టరేట్లో వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో డెంగ్యూ మలేరియా కేసులు ఎక్కువగా నమోదవుతున్న కారణంగా వైద్య సిబ్బంది గ్రామాలలో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. నీటి నిల్వ ఉన్న ప్రాంతాల్లో పెరిగే దోమల ద్వారా డెంగ్యూ వ్యాధి వస్తుందన్నారు. మురుగు నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో పెరిగే దోమల ద్వారా మలేరియా వస్తుందన్నారు. మురుగు నీరు ప్రవహిస్తున్న వాటిలో ఆయిల్ బాల్స్ లాంటివి వేయాలని సూచించారు. గ్రామాల్లో ప్రతి మంగళ, శుక్రవారాల్లో డ్రై డే నిర్వహించాలన్నారు. దోమతెరలను అందరూ వాడాలని, దోమల మందు పిచికారి చేయాలన్నారు. ఎప్పటికప్పుడు డెంగ్యూ శాంపిల్స్ సేకరించి టీ హబ్‌కు పంపించాలన్నారు. డెంగ్యూ వచ్చిన గ్రామాలలో మూడు రోజులు ఫ్రైడే యాక్టివిటీను నిర్వహించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వచ్చే ఓపీలో ఎక్కువ కేసులు నమోదైన గ్రామాలను గుర్తించి ఆ గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్యాధికారి సుధాకర్ నాయక్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సీతారాం, పీఓఎంసీహెచ్ డాక్టర్ సిద్దార్థ, ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ వినోద్, పీహెచ్‌సీ వైద్యాధికారులు పాల్గొన్నారు.

మొక్కలతోనే మానవ మనుగడ

నవతెలంగాణ-రెబ్బెన

మొక్కలతోనే మానవ మనుగడ ఉందని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని ఖైరగూడ పీఓ ఎస్ సత్యనారాయణ అన్నారు. బుధవారం బెల్లంపల్లి ఏరియాలోని ఖైరగూడా ఓసీపీ ఆవరణలో చెక్ పోస్ట్ నుండి గోలేటికి వెళ్లే రహదారికి ఇరువైపులా మొక్కలు నాటారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవంలో భాగంగా చెట్లు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి సంరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పర్యావరణ సంరక్షణలో భాగంగానే ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజనీర్ వీరన్న, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, అధికారులు, సింగరేణి ఉద్యోగులు పాల్గొన్నారు.



నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్



ఆసిఫాబాద్ : కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

దేశంలో అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా కమిటీ పిలుపులో భాగంగా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపాలని, బొగ్గు బ్లాక్‌లను వేలం వేయడాన్ని నిలుపుదల చేయాలన్నారు. సింగరేణికి నేరుగా గనులు కేటాయించాలని, కార్మికులందరికీ కనీస వేతనం రూ.26,000, సమాన పనికి సమాన వేతనం, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం, ఐకేపీ వీఓఏ, పశుమిత్రతో పాటు ఆరోగ్య రంగంతో పాటు వివిధ స్కీంలో పని చేస్తున్న స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి చట్టాలు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పెర్క శ్రీకాంత్, మాట్ల రాజయ్య, సమ్మయ్య, వనిత, ధనలక్ష్మి సరోజ, లలిత, అరుణ, భారతి, ఇందు, కవిత పాల్గొన్నారు.

కెరమెరి : కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీఐటీయూ మండల కార్యదర్శి కూటికల ఆనంద్ రావు అన్నారు.బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ, ఆయాలకు కనీస వేతనాలు చెల్లించాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. వివిధ శాఖల్లో పని చేస్తున్న స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో అంగన్‌వాడీలు కవిత, గుణసుందరి, సావిత్రి, పద్మ, రాధ, ఆయుబాయి పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్ : డిమాండ్స్‌డే సందర్భంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సీఐటీయూ మండల గౌరవధ్యక్షుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్నభోజన కార్మికులతో పాటు స్కీంలలో పనిచేస్తున్న వర్కర్లు తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు చంద్రకళ, శిరీష, రాజమణి, కార్మికులు మల్లిక, పద్మ పాల్గొన్నారు.

దహెగాం : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ కోకన్వీనర్ వజ్రమ్మ డిమాండ్ చేశారు. బుధవారం డిమాండ్స్ డే సందర్భంగా మండల కేంద్రంలో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కవితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను ఆపాలని, బొగ్గు గనుల వేలాన్ని వెంటనే



దహెగాం

నిలిపివేయాలని, సింగరేణికి నేరుగా గనులు కేటాయించాలన్నారు. కార్మికులందరికి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు జయప్రద, సీఐటీయూ నాయకులు జ్యోతి, రాజేశ్వరి, శోభ, భాగ్య, మమత పాల్గొన్నారు.

సిర్పూర్(టి) : డిమాండ్ డేలో భాగంగా బుధవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద కార్మికుల యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలోని ధర్నా నిర్వహించి తహసీల్దార్ ఆర్.శ్రీనివాస్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని



కౌటాల

అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వెలిశాల క్రిష్ణమాచారి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి ప్రయివేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేయడానికి పూనుకున్నదని, కార్పొరేట్ మతోన్మాదుకు లాభాలు కట్ట బెట్టేందుకు నిశ్చయంగా ఉందన్నారు. బీజేపీ విధానాలను నివారించి కార్మిక హక్కులను కాపాడేందుకు దేశ వ్యాప్తంగా కార్మిక పోరాటాలను ఉధృతం చేయాలని సీఐటీయూ అఖిల భారత కమిటీ నిర్ణయం మేరకు దేశ వ్యాప్తంగా జులై 10న కార్మికుల కోర్కెల దినం పాటిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు ఉమాదేవి, కార్యదర్శి విమల, కోశాధికారి అర్చన, నాయకులు సరస్వతీ, వనమాల, హేమాలత, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కవిత, నిర్మల, వనితా, లక్ష్మీ, శ్యామల పాల్గొన్నారు.

బెజ్జూర్ : మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం తహసీల్దార్ భుమేశ్వర్‌కు అంగన్‌వాడీ టీచర్లు వినతిపత్రం అందజేశారు. కార్మికుల కోరికల దినం సందర్భంగా బెజ్జూర్ టీచర్లు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కనీస వేతనం రూ. 26000లు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు దుర్గాదేవి, స్వప్న, తిరుపతమ్మ, పార్వతి పాల్గొన్నారు.

కౌటాల : సీఐటీయూ అధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ పుష్పలతకు అందజేశారు. అనంతరం మండల ప్రధాన కార్యదర్శి మోర్లె నాగేష్ మాట్లాడుతూ కార్మికుల డిమాండ్లను బీజేపీ ప్రభుత్వం నేరవేర్చాలని లేనిపక్షంలో కలెక్టరేట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు.



కెరమెరి



సిర్పూర్(టి)



బెజ్జూర్

ఫారెస్టు అధికారుల కవ్వింపు చర్యలు మానుకోవాలి



పోడు రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీష్

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

పోడు భూముల విషయంలో ఫారెస్టు అధికారులు కవ్వింపు చర్యలు మానుకోవాలని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు హెచ్చరించారు. మండలంలోని కడంబా గ్రామశివారులో గత దశాబ్దాల కాలంగా పోడు సాగు చేసుకుంటున్న రైతుల భూముల్లో ఫారెస్టు అధికారులు మొక్కలు నాటడంతో బుధవారం ఎమ్మెల్యే పోడు రైతులతో కలిసి మొక్కలు నాటిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఫారెస్టు అధికారులు నాటిన మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాత పోడు భూములను తీసుకోము, కొత్త పోడును చేయనివ్వమని సాక్షాత్తు జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క చెప్పినప్పటికీ ఫారెస్టు అధికారుల తీరుమారడం లేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పోడు రైతులు ఇదే ఇబ్బందులు పడ్డారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ ఇదే పరిస్థితి నెలకొందన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందన్నారు. పోడు భూముల్లో అటవీశాఖ అధికారులు ముందస్తుగా పోలీసు బలగాలను మోహరించారు. ఎమ్మెల్యే వెంట నాయకులు బూరం రాజు, కోట భీమయ్య, అమ్మనగంటి సాంబయ్య, దోతుల శ్రీనివాస్ ఉన్నారు.

అంగన్‌వాడీల నుండే పిల్లల విద్యకు పునాది

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీల నుండే పిల్లల జీవితానికి విద్యా పునాది జరుగుతుందని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సఖి కేంద్రంలో తిర్యాణి మండలంలోని అంగన్‌వాడీల రోజువారి అభివృద్ధి వివరాలను నమోదు చేసేందుకు 5జి ట్యాబ్‌లను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా స్త్రీ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి భాస్కర్‌తో కలిసి అంగన్‌వాడీ సూపర్ వైజర్లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిర్యాణి మండలం ఆస్పిరేషన్ బ్లాక్ ప్రోగ్రాంలో వేగంగా అభివృద్ధి పనులు చేస్తూ ముందుకు సాగుతుందని, ఈ ప్రాంతంలో ఇంటర్నెట్, మొబైల్ ఫోన్ సిగ్నల్స్ లేకపోవడంతో 30 కేంద్రాల్లో జరుగుతున్న రోజు వారి పనులు కేంద్ర ప్రభుత్వం ద్వారా సూచించిన పోషణ ట్రాకర్ అప్లికేషన్‌లో చూపించడం ఇబ్బందిగా మారిందన్నారు. ఈ పోషణ ట్రాకర్ అప్లికేషన్ ద్వారా రోజు వారి సేవలను అందించే తీరును ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. ప్రీ స్కూల్ కిట్ ప్రతి కేంద్రానికి అందజేయడం జరుగుతుందన్నారు. పిల్లల్లో సమగ్ర అభివృద్ధికి అంగన్‌వాడీలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో శిశు అభివృద్ధి ప్రాజెక్ట్ అధికారి సాదియ, తిర్యాణి బ్లాక్ సమన్వయకర్త మణివేలు, జిల్లా పోషణ అభియాన్ సమన్వయకర్త గోపాల కృష్ణ, సఖి సెంటర్ సమన్వయకర్త మమత, తిర్యాణి సూపర్ వైజర్‌లు తిరుపతమ్మ, విజయ, యశోధ, మాస్టర్ ట్రైనర్‌లు కళావతి, సింధూర, స్వప్న, పాల్గొన్నారు.

వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయాలి

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మొక్కలు నాటేందుకు నిర్దేశించిన లక్ష్యాలను మాసాంతంలోగా పూర్తి చేయాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్‌లతో కలిసి మండలాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనమహోత్సవంలో భాగంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖకు 35 లక్షల 25 వేలు, అటవీ శాఖకు 10 లక్షల 30 వేలు మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, రైతు వేదికలు, ఖాళీ స్థలాలలో మొక్కలు నాటేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. శాఖల వారీగా కావాల్సిన మొక్కల వివరాల నివేదిక అందించాలని, చెరువు గట్లు, కాలువల గట్లపైన నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటాలని, మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో ఉండే కార్యాలయాలు, రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటాలన్నారు. ఉపాధి హామీ పథకంలో ఉపాధి కూలీల సంఖ్యను పెంచి మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వించాలని, అన్ని శాఖల సమన్వయంతో పెద్ద సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో మొక్కలు నాటించి విజయవంతం చేయాలన్నారు. నర్సరీలలో మొక్కలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలని, వర్షాకాలం కావడంతో అంటువ్యాధులు, విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీరు నిలవలేకుండా దోమల వృద్ధిని అరికట్టేందుకు ఆయిల్ బాక్స్ పిచికారి చేయాలని, దోమల మందు స్ప్రే చేయాలని, ప్రతి మంగళ, శుక్రవారాలలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



వీసీలో అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

పాఠశాలల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి ఇంజనీరింగ్ అధికారులు, విద్యాశాఖ అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని విద్యాశాఖ ఆధీనంలో గల 426 ప్రభుత్వ పాఠశాలలు, 17 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని 282 పాఠశాలలలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో పనులు చేపట్టడం జరిగిందన్నారు. పాఠశాలల పనులలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టవలసిన పనులను వెంటనే ప్రారంభించాలని, వారం రోజులలో అన్ని పనులను పూర్తి చేయాలని, గ్రామ సమైక్య సంఘాల సహకారం తీసుకోవాలని తెలిపారు. నాణ్యతతో కూడిన పనులను వేగవంతం చేయాలని తెలిపారు. డీఆర్‌డీఓ సురేందర్, డీఈఓ అశోక్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, ఇంజనీరింగ్, విద్యాశాఖ అధికారులున్నారు.

రెండు వాహనాలు ఢీ

- ఇద్దరికి గాయాలు

నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని గణేష్ పూర్ ఎక్స్ రోడ్డు సమీపంలో జాతీయ రహదారిపై లారీ, ఇనోవా వాహనాలు ఎదురెదురుగా ఢీ కొన్న ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. తమిళనాడుకు చెందిన ఇనోవా డ్రైవర్ రామ్ కుమార్‌కు అందులో ప్రయాణిస్తున్న మరో వ్యక్తికి గాయాలయ్యాయి. ఎంహెచ్ 40 పీఎం 9679 నెంబర్ గల లారీని ఆసిఫాబాద్ నుండి మహారాష్ట్ర వైపుకు వెళ్తుండగా మహారాష్ట్ర వైపు నుండి వస్తున్న యూపీ 76 కే 2565 నంబర్ గల ఇనోవా వాహనం గణేష్ పూర్ ఎక్స్ రోడ్ సమీపంలో రెండు వాహనాలు ఎదురుగా వచ్చి ఢీ కొనడంతో డ్రైవర్, పక్కన ఉన్న వ్యక్తికి గాయాలైనట్లు ఎస్ఐ సాగర్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రదహదారిపై వేగంగా వెళ్లొద్దని ఈ సందర్భంగా ఎస్సై సూచించారు.

గోలేటి సింగరేణి ఓసీ భూనిర్వాసితులకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-రెబ్బెన

గోలేటి సింగరేణి ఓసీ భూ నిర్వాతులకు న్యాయం చేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కేసరి అంజనేయులు కోరారు. బుధవారం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. బెల్లంపల్లి ఏరియా గోలేటి ఓపెన్ కాస్ట్ పరిధిలోని సోనాపూర్, గోలేటి, అబ్బాపూర్‌లలో ఇల్లు భూములు కోల్పోతున్న ప్రతి కుటుంబానికి ఒకరికి ఉద్యోగం, ఎకరానికి రూ.20 లక్షల ఇవ్వాలన్నారు. భూమి సాగు చేస్తు జీవనం సాగిస్తున్న ఆదివాసీ గిరిజన, బీసీ, ఎస్సీలేనని తెలిపారు. వీరికి న్యాయం చేయాలని కోరాడా మంత్రి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

నాటుసారా స్వాధీనం

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని దరోగపల్లి గ్రామంలో ఎక్సైజ్ అధికారులు నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడిలో నాలుగు లీటర్ల నాటుసారా లభించినట్లు ఎక్సైజ్ సీఐ రవి తెలిపారు. నిందితునిపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. ఇద్దరు పాత నిందితులను మండల కేంద్రంలో తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్టు తెలిపారు.

4

నవతెలంగాణ

మంచిర్యాల

గురువారం | జులై 11, 2024 | www.navatelangana.com

బాధ్యతతో మొక్కలు నాటాలి

నవతెలంగాణ-తాండూర్



ప్రజలంతా బాధ్యతతో మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యతను కాపాడాలని ఎంపీడీఓ శ్రీనివాస్ కోరారు. బుధవారం హరితహారంలో భాగంగా గోపాల్‌నగర్ పంచాయితీలో మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల గాలిలో ఆక్సిజన్ శాతం పెరిగి ఆయుష్ ప్రమాణం వృద్ధి చెందుతుందన్నారు. వృక్ష సంపద పెరగడం వల్ల వాతావరణ సమతుల్యత దెబ్బతినకుండా సకాలంలో వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండుతాయని తెలిపారు. మొక్కల ద్వారా పూలు పండ్లు ఆయుర్వేదిక ఔషధాలు లభ్యమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వసంత గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎదురెదురుగా ఢీకొన్న మోటార్‌సైకిళ్లు

నవతెలంగాణ-జైపూర్



జైపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇందారం గ్రామ పంచాయతి ఖాసీంపల్లి సమీపంలో బుధవారం సాయంత్రం రెండు మోటార్ సైకిళ్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. కాశీంపల్లి ఫ్లైఓవర్ సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో మోటార్ సైకిళ్లపై ప్రయాణిస్తున్న ఇరువురు తీవ్రంగా గాయపడటంతో స్థానికులు 108 అంబులెన్స్ ద్వార మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిలో ఒకరు మండలంలోని మద్దులపల్లికి చెందిన కనకయ్య కాగా మరో వ్యక్తి మనుగూరుకు చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు తెలిసింది.

పాఠశాల భవనం పైనుండి దూకి విద్యార్థిని ఆత్మహత్యాయత్నం



నవతెలంగాణ-నస్పూర్

పాఠశాల భవనంపై నుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన నస్పూర్ మున్సిపాలిటీలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో బుధవారం చోటుచేసుకుంది. విద్యార్థిని తండ్రి లక్ష్మణ్, కస్తూర్బ పాఠశాల ఎస్ఓ మౌనిక తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాలకు చెందిన అక్షర 15 రోజుల క్రితం కస్తూర్బా పాఠశాలలోని ఆరవ తరగతిలో అడ్మిషన్ పొందింది. మంగళవారం తండ్రి విద్యార్థిని చూడడానికి వచ్చాడు. హాస్టల్లో ఉండడం ఇష్టం లేదని, ఇంటికి వస్తానని విద్యార్థిని తన తండ్రితో చెప్పిన కూడా బలవంతంగా పాఠశాలలోనే ఉండాలని తండ్రి ఇంటికి వెళ్ళాడు. మనస్థాపనికి గురైన విద్యార్థిని మరుసటి రోజు ఉదయం పాఠశాలలోని రెండవ అంతస్తు నుండి కిందకు దూకింది. గమనించిన పాఠశాల సిబ్బంది వెంటనే మంచిర్యాలలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. విద్యార్థినికి వెన్నుముకకు గాయం అయ్యింది. మెరుగైన వైద్య నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

వీఓఏలకు ఉద్యోగోన్నతులు కల్పించాలి



నవతెలంగాణ-జైపూర్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మహిళా సంఘాలకు చేరవేస్తూ సభ్యులందరికి అందుబాటులో ఉంటున్న వీఓఏలకు పదోన్నతులు కల్పిస్తూ గ్రేడింగ్ విధానం రద్దు చేయాలని వీఓఏల సంఘం డిమాండ్ చేస్తోంది. బుధవారం మండల పరిధి వీఓఏలు ఈ మేరకు సమావేశమై నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సంధర్భంగా నూతన కమిటి అధ్యక్షులు కుంటాల కుమార్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో దుర్భర జీవితాలను అనుభవిస్తున్న వీఓఏల జీతాలు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణా రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సంఘ సభ్యులకు చేరడం కోసం తమ వంతుగా కృషి చేస్తున్నామని తెలిపారు. సంఘాల పరిధిలో మహిళలకు ఎలాంటి ఆపద వచ్చినా మావంతుగా వీఓఏలు ఆర్థిక సహాయ సహకారం అందిస్తున్నామని తెలిపారు. రూ.5 వేల జీతంతో కుటుంబాలను పోషించుకోవడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వీఓఏలకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా కుంటాల కుమార్ ఉపాధ్యక్షులుగా పంజాల పద్మ, కార్యదర్శిగా గోలి మాధవరెడ్డి, సహాయ కార్యదర్శిగా రామటెంకి భీమరాజు, కోశాధికారిగా సెగ్యం మౌనిక, ముఖ్య సలహాదారులుగా తాళ్లపల్లి రూపేష్, కొత్తూరి రమేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

విద్యుత్ షాకుతో మహిళ మృతి



నవతెలంగాణ-లక్షెట్టిపేట

మండలంలోని గుళ్లకోట గ్రామంలో విద్యుత్ షాకుతో పనాస లక్ష్మి(52) మహిళ మృతి చెందింది. మృతురాలు ఇంటి సమీపంలో ఉన్న భూమిలో కూరగాయల సాగు చేస్తుంది. ఆ స్థలంలో పని చేయడానికి వెళ్లి ప్రక్క పొలం వాళ్ళు వేసిన ఫీనిషింగ్ వైరుకు కరెంటు తగిలి మృతి చెందింది. ఫీనిషింగ్ వైరు ఉన్న పొలం వాళ్లకు మృతురాలి కొంతకాలంగా అట్టి స్థలం విషయంలో గొడవ జరిగింది. రెండు సంవత్సరాల క్రితం పెద్దమనుషులు సమక్షంలో పంచాయితీ కూడా పెట్టుకున్నారు. అప్పటి నుంచి పక్కపొలనికి చెందిన యజమానులు ఇరుకుల సత్యనారాయణ, రావుల అంజన్న ఆ స్థలంలో నర్సరీ నడిపే తిప్పని చిలుకయ్య ముగ్గురు మృతురాలిని చంపుతామని బెదిరించినట్లు కుటుంబ సభ్యులు పిర్యాదు చేయగా ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు. సిఐ నరేందర్ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు.

డ్రాపవుట్ విద్యార్థులను పాఠశాలలో చేర్పించిన ఎస్ఐ



నవతెలంగాణ-జైపూర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ఇద్దరు డ్రాపవుట్ విద్యార్థులను స్థానిక అదనపు ఎస్ఐ నాగరాజు బుధవారం తిరిగి పాఠశాలలో చేర్పించారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పెగడపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి హరిరామ్, నర్వ గ్రామానికి చెందిన 10వ తరగతి విద్యార్థి దూట హర్ష పాఠశాలకు హాజరు కాకపోవడాన్ని గుర్తించినట్లు తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో డ్రాపవుట్‌లుగా గుర్తించిన ఇద్దరు విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలలో చేర్పించినట్లు తెలిపారు. ఇకపై రోజు వారిగా పాఠశాలకు హాజరు కావడం కోసం విద్యార్థులతో పాటు వారి తల్లితండ్రులకు అవగాహణ కల్పించినట్లు అయన తెలిపారు.

కొత్త గనులు కేటాయించకుంటే సమ్మె చేస్తాం



నవతెలంగాణ-మందమర్రి

ధర్నాలు నిరసనలతోనే కాకుండా వేలం పాట నిర్ణయాన్ని కేంద్రం వెనక్కు తీసుకోకపోతే తెలంగాణను సాధించుకోవడానికి చేసినట్లు సమ్మె చేయడానికి సైతం వెనుకాడబోమని జేఏసీ నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బొగ్గు గనుల వేలాన్ని రద్దు చేసి శ్రావణపల్లి బ్లాకును సింగరేణికే కేటాయించాలని ఏఐటీయూసీ , సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం మందమర్రి జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జేఏసీలో తీసుకున్న నిర్ణయం మేరకు కలెక్టరేట్ కార్యాలయాలు, జీఎం కార్యాలయాల వద్ద ధర్నాలో వామపక్ష సంఘాలు పాల్గొంటున్నాయని మిగతా కార్మిక సంఘాలు కలిసి రాకపోవడం సరైంది కాదన్నారు. హైదరాబాదులో జూలై 18న జరిగే సింగరేణి భవన్ ముందు జరిగే ధర్నాకు అన్ని యూనియన్ల నుంచి కార్యకర్తలతో పాటు సింగరేణి కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థ జాతీయకరణ చేయకముందు నుండే ప్రభుత్వంలో అనుబంధంగా కొనసాగుతున్నదని, కేంద్ర ప్రభుత్వం 17ఏ క్లాజ్ కింద తెలంగాణ బొగ్గు బ్లాక్ లన్నింటిని సింగరేణి సంస్థకు కేటాయించాలని డిమాండ్ చేశారు. 49 శాతం వాటా దారుగా ఉన్న కేంద్ర ప్రభుత్వం ఈ వేలం పాటలను నిర్వహిస్తున్నందున సింగరేణి నుండి లాభాల్లో డివిడెండ్ తీసుకుంటున్నందున తన వంతు బాధ్యతగా కొత్త గనులకు కేటాయించి భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. కేవలం ధర్నాలు నిరసనలతోనే కాకుండా వేలం పాటల నిర్ణయాన్ని వెనక్కు తీసుకోకపోతే భవిష్యత్తులో తెలంగాణను సాధించుకోవడానికి చేసినట్లు సమ్మె చేయడానికి సైతం వెనకాడబోమని హెచ్చరించారు. అనంతరం ఏరియా ఎస్ఓటు జీఎం రాజేశ్వర్‌రెడ్డికి జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిప్ప నరసయ్య, నాగరాజు, గోపాల్, అక్బర్ ఆలీ, వెంకటస్వామి, దాగం మల్లేష్, అల్లి రాజేందర్, రామగిరి రామస్వామి, ఐలయ్య, సంజీవ్, దూలం శ్రీనివాస్ పాల్గొన్నారు.

నస్పూర్ : సింగరేణికి కొత్త గనులను కేటాయించకుంటే సమ్మె తప్పదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ అన్నారు. బుధవారం శ్రీరాంపూర్‌లోని జీఎం కార్యాలయం ఎదుట బొగ్గు గనుల వేలాన్ని రద్దు చేయాలని శ్రావణపల్లి బ్లాకును సింగరేణికే భేషరతుగా కేటాయించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి బొగ్గు బ్లాక్‌ల వేలానికి వ్యతిరేకంగా కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం, జీఎం కార్యాలయాల ఎదుట ధర్నా కార్యక్రమంలు నిర్వహించామని, రానున్న రోజుల్లో సమ్మె చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. సింగరేణి ప్రయివేటీకరణ దిశగా వెళుతున్న కూడా మిగతా యూనియన్లు కలిసి రాకపోవడం సరైంది కాదని హైదరాబాదులో జూన్ 18న జరిగే సింగరేణి భవన్ ముందు జరిగే ధర్నాకు అన్ని యూనియన్ల నుంచి కార్యకర్తలతోపాటు సింగరేణి కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని పెద్ద ఎత్తున ధర్నా చేయాలని పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థ జాతీయకరణ చేయకముందు నుండే ప్రభుత్వంలో అనుబంధంగా కొనసాగుతున్నదని, ఈ ప్రత్యేక పరిస్థితుల దృష్టితోనైనా కేంద్ర ప్రభుత్వం 17 ఏ ఆర్ట్ కింద తెలంగాణ బొగ్గు బ్లాక్ లన్నింటిని సింగరేణి సంస్థకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు గుల్ల బాలాజీ, కార్యదర్శి అంబాల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంగళ శ్రీనివాస్, కోశాధికారి కస్తూరి చంద్రశేఖర్, డివిజన్ నాయకులు తోడే సుధాకర్, సిరికొండ శ్రీనివాస్, శ్రీపతి బానేష్, శ్రీనివాస్, పరంధాం ఓదెలు, మెళ్ళం శ్రీధర్, రవీందర్ కాంట్రాక్ట్ సంఘం కార్యదర్శి గట్టు మహేందర్ పాల్గొన్నారు.



మహిళల రక్షణకు భరోసా షీ టీమ్స్



నవతెలంగాణ-మందమర్రి

మహిళల రక్షణకు షీ టీమ్‌లు భరోసా కల్పిస్తున్నాయని షీ టీమ్ బృందం సభ్యులు అన్నారు. బుధవారం మందమర్రి పోలీస్‌స్టేషన్ పరిధిలోని తెలంగాణా మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు, వరకట్నం వేధింపుల చట్టాలపై అవగాహన కల్పించారు. పిల్లలు, మహిళలను ఇబ్బందులకు గురి చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు మరింత దగ్గరై సేవలు అందిస్తున్నామని ఏదైనా సమస్య ఉంటే డయల్ 100 కాల్ చేయాలని, స్థానిక పోలీస్ అధికారులకు తెలుపాలని, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లైంగికంగా వేధించటం, వెంటపడటం ఇటువంటి చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. లైంగికంగా వేధిస్తే భయపడకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, కొత్త వారిని గుడ్డిగా నమ్మవద్దని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సామాజిక దురాచారాల నిర్మూలన, కుటుంబ అనుబంధాలు, సైబర్ నేరాలపై, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ డయల్ 1930పై, రామగుండం షి టీమ్ నంబర్ 6303923700పై అవగాహన కల్పించారు. మహిళల గురించి ప్రత్యేక రక్షణ చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ సిబ్బంది మహిళా కానిస్టేబుల్ జ్యోతి, కానిస్టేబుల్స్ శ్రావణ్ కుమార్, సతీష్, భరోసా సెంటర్ సిబ్బంది విజయ, ప్రియాంక, ప్రిన్సిపాల్ జయకృష్ణ రెడ్డి, ఉపాధ్యాయులు సుష్మా, మాధురి, సబిత పాల్గొన్నారు.

ఒక్క సీసీ కెమెరా వంద మందితో సమానం

● జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-జైపూర్



నేరాల నియంత్రణలో ఒక్క సీసీ కెమెరా 100 మందితో సమానమని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు అన్నారు. జైపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రసూల్‌పల్లి బస్టాండ్ కూడలిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను స్థానిక ఎస్ఐ శ్రీధర్‌తో కలిసి బుధారం ప్రారంభించారు. జాతీయ రహదారి నెం 63లో గల చెన్నూర్-మంచిర్యాల ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన ఐదు సీసీ కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు నిఘా కొనసాగుతుందని తెలిపారు. ఒక్క పోలీస్ కానిస్టేబుల్‌ను నియమిస్తే 6 నుండి 8 గంటలు మాత్రమే పహార చూడగలడు. అదే ఒక్క సీసీ కెమెరాను ఏర్పాటు చేస్తే అది 24 గంటల పాటు నిఘా కొనసాగిస్తుందని తెలిపారు. అంతే కాకుండా సీసీ కెమెరాలలో చిత్రీకరించిన వివరాలు నెల రోజుల పాటు నిక్షిప్తమై ఉంటున్నందున అవసరమైన సంధర్భాల్లో వాటిలో నిక్షిప్తమైన వివరాలతో నేరాల తీరును ఇట్టే గుర్తించవచ్చునని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ప్రదేశం నుంచి ఐదు కిలో మీటర్ల పరిధిలో ఎలాంటి సంఘటన జరిగినా ఇక్కడ నమోదైన చిత్రాలను పరిశీలించి నేరానికి సబంధించి దర్యాప్తు చేపట్టడం జరుగుతుందని అన్నారు. కాగా జాతీయ రహదారిపై వచ్చిపోవు వాహణాలు రద్దీని దృష్టిలో పెట్టుకుని రోడ్డు దాటడంలో ప్రధానంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన స్థానికులను హెచ్చరించారు. భారీ వాహణాల రాకపోకలను గమనిస్తూ రోడ్డు దాటడంపై దృష్టి సారించాలని తెలిపారు.

భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలి

నవతెలంగాణ-నస్పూర్

జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా భూ సేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని డా. బి.ఆర్.అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర రోడ్లు-భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, కేంద్ర, రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి జాతీయ రహదారులు 1632, 63లకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అటవీ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ జాతీయ రహదారి 163జి 334 కిలోమీటర్ల మేర ఉంటుందని, ఇందుకు గాను 1 వేయి 383 హెక్టార్ల భూమి సేకరించవలసి ఉంటుందని తెలిపారు. ఈ క్రమంలో ఇప్పటి వరకు 1 వేయి 284 హెక్టార్ల భూమికి అవార్డు జారీ చేయగా, 415 హెక్టార్ల భూమి జాతీయ రహదారుల సంస్థకు అప్పగించినట్లు తెలిపారు. పెండింగ్లో ఉన్న 99 హెక్టార్ల భూ సేకరణ నెల రోజులలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల జాతీయ రహదారి 63 నిర్మాణం 132 కిలోమీటర్ల మేర ఉంటుందని, 536.9 హెక్టార్ల భూమి సేకరించవలసి ఉండగా 542 హెక్టార్ల భూమి సేకరించినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో భూ సేకరణ అవార్డు జారీ చేసి భూ బదలాయింపు జరుగని సంబంధిత రైతులు, భూ యాజమాన్యాలతో చర్చించి ఆర్బిట్రేషన్కు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు నేరుగా రైతులతో చర్చించి జాతీయ రహదారుల సంస్థ ద్వారా మెరుగైన పరిహారం అందిస్తామని భరోసా కల్పించాలని, రహదారుల నిర్మాణంలో కోల్పోతున్న అటవీ శాఖ భూములకు ప్రత్యామ్నాయ భూములను గుర్తించాలని, అటవీ శాఖ ద్వారా అవసరమైన అనుమతుల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జాతీయ రహదారులు 163 జి, 63 నిర్మాణంలో భాగంగా ఇప్పటి వరకు 75 శాతం భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేసి జాతీయ రహదారుల సంస్థకు అప్పగించడం జరిగిందని, మిగిలిన 25 శాతం భూ సేకరణను 10-14 రోజులలోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ క్రమంలో భూ యజమానులతో చర్చించి ఆర్బిట్రేషన్కు వచ్చే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ క్రమంలో కోర్టు కేసులను పూర్తి చేసి సంబంధిత నివేదికలను త్వరలోనే అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వి.రాములు, హరికృష్ణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ రిలే నిరాహార దీక్షలు కొనసాగింపు



నవతెలంగాణ-నస్పూర్

తెలంగాణ రాష్ట్రంలోని గోదావరి పరివాహక ప్రాంతంలోని బొగ్గు నిక్షేపాలను ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణికి కాకుండా వేలం వేయడాన్ని, బొగ్గు బ్లాకుల ప్రయివేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. సింగరేణి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వెజ్ బోర్డ్ శాశ్వత సభ్యుడు వాసిరెడ్డి సీతారామయ్య పూలమాలలు వేసి దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు నిక్షేపాలను ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణకే కేటాయించాలని డిమాండ్ చేశారు. బొగ్గు గనులను వేలం వేయటాన్ని గుర్తింపు కార్మిక సంఘంగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. సింగరేణి సంస్థ కేటాయించేంత వరకు ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా, బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి నిర్మట్ల మల్లేష్, ఏరియా కార్యదర్శి మారుపల్లి సారయ్య, బద్రి బుచ్చయ్య, బెల్లంపల్లి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, ఫిట్ కార్యదర్శిలు గునిగంటి నర్సింగారావు, బీర రవీందర్, కుమారస్వామి, గొల్లపల్లి రామచందర్, ఎడ్ల సమ్మయ్య, చంద్రశేఖర్, బడికెల ప్రతాప్, పవన్, ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు మొగిలి లక్ష్మణ్, అనిల్, మాటూరి వంశీకష్ణ, యాదగిరి, రేగుల శంకర్ పాల్గొన్నారు.

రైతులకు పశుగ్రాసం విత్తనాల పంపిణీ



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని పశు వైద్యశాలలో బుధవారం వివిధ గ్రామాలకు చెందిన రైతులకు పశుగ్రాసం విత్తనాలను పంపిణీ చేసినట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ కస్తూరి శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుగ్రాసం విత్తనాలు మండల పశు వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

రాష్ట్ర పరిశీలకుడి ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని లంబాడితాండ(ఎస్) ప్రాథమిక నృత పాఠశాలను ఎస్సీఈఆర్టీ రాష్ట్ర పరిశీలకులు జె శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎస్ఆర్పీ విద్యాసాగర్ రావుతో కలిసి రాష్ట్ర పరిశీకులు జె శ్రీనివాస్ పాఠశాలలో మౌళిక వసతులను పరిశీలించారు. మద్యాహ్న భోజనాన్ని పరిశీలించడంతో పాటు రికార్డులను తనిఖీ చేశారు. అనంతనం (లంబాడితాండ(ఎస్) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం నెన్నెల లచ్చయ్య ప్రైమరీ హెచ్ఎం కట్ట వాణికుమారి, ఉపాధ్యాయులు తనుకు నాగేశ్వరావు, జంగంపల్లి సురేశ్, శ్రీకాంత్, వరలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక పారిశుధ్య పనులు

నవతెలంగాణ-మందమర్రి

సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని వార్డు లలో ప్రత్యేక పారిశుధ్య పనుల్లో భాగంగా బుధవారం వ్యర్థ పదార్థాలను శుభ్రపరచడం, కాలువల పూడిక తీయుట, బ్లీచింగ్ పౌడర్ చల్లుట, దోమల మందు స్ప్రే చేయుటను మున్సిపల్ కమిషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మున్సిపాలిటీలోని వార్డులలో ప్రత్యేక పరిశుభ్రత పనిని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ప్రధాన వీధులన్నింటినీ శుభ్రపరచడం, రోడ్డు పక్కన వ్యర్థ పదార్థాలను తొలగించుట, వీధులను శుభ్రం చేసే పనులు, మురికి కాలువల పూడిక తీయు పనులు, నీటి వనరులను క్రమం తప్పకుండా ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్‌తో క్లోరినేషన్ చేస్తున్నట్లు వెల్లడించారు. వర్షాకాలానికి ముందు వర్షాకాల అనంతరం వచ్చే సీజనల్ వ్యాధులతో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. సురక్షితమైన కాచి చల్లార్చిన నీటినే తాగాలి, వేడిగా ఉన్న ఆహార పదార్థాలను తినాలన్నారు. తాజా కూరగాయలను తీసుకుంటే మంచిదని, స్ట్రీట్ ఫుడ్ నివారించడం మంచిదని, వర్షాకాలంలో ఎక్కువ తడవడం మంచిది కాదు ఒకవేళ అలా వర్షంలో తడిస్తే వెంటనే వేడి నీటితో స్నానం చేయాలి, రోగ నిరోధక శక్తిని పెంచే పండ్లను ఎక్కువ తినాలని తెలిపారు. వర్షపు నీరు నిండి ఉన్న ప్రదేశాల్లో ఉద్దేశపూర్వకంగా నడవద్దని దీనివల్ల మలేరియా డెంగు వంటి ప్రాణాంతక వ్యాధులకు వాహకాలుగా వారి పడేసిన కూలర్లు, కొబ్బరి బొండాలు టైర్లు, పూల కుండీలలో ఇంటి పరిసరాల్లో నీరు నిలవకుండా చూసుకోవాలని అన్నారు. దోమల బారి నుండి కాపాడుకునేందుకు ఫుల్ స్లీవ్ దుస్తులు ధరించి రోగాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.



కమిటీ ఏర్పాటు హర్షణీయం

నవతెలంగాణ-కెరమెరి



జీఓ 317 కారణంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులు బుధవారం మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఓ 317 కారణంగా స్థానికత కోల్పోయిన ఉద్యోగ ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు పంపడానికి ప్రభుత్వం దామోదర రాజ నర్సింహను చైర్మన్‌గా మంత్రివర్గ ఉపసంఘంను ఏర్పర్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వీలైనంత త్వరలో రిపోర్ట్‌ను ప్రభుత్వానికి చెరవేసి వచ్చే ఆగస్ట్ 15 నాటికి సొంత జిల్లాలకు ప్రమోషన్ ద్వారా ఏర్పడిన ఖాళీలు, రిటైర్మెంట్ ఖాళీలు, సూపర్ న్యూమరారీ పోస్టులను ఏర్పాటు చేసి సొంత జిల్లాకు చెరవేయాలని అభ్యర్థించారు. సమావేశంలో ఉపాధ్యాయులు ఉప్పు క్రాంతి, శివప్రసాద్, సురేష్, నరేష్, వినీత్, శ్రీధర్, వినోద్, హరీష్, యోగేష్, ప్రదీప్, అరుణ్, సాగర్, కృష్ణకాంత్ పాల్గొన్నారు.

15న ధర్నా జయప్రదం చేయాలి

ఆదిలాబాద్‌టౌన్ : బీడీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల15న కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్నామని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు బి.వెంకట్‌నారాయణ తెలిపారు. మంగళవారం పట్టణంలోని కుమురం భీం భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బీడీ కార్మికులకు చేయూత పథకం కింద రూ.4వేలు కనీస వేతనం జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో బీడీ కార్మికులందరికీ రూ.4వేలు ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచినా నేటి వరకు అమలు చేయలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న బీడీ ప్యాకింగ్, చాటన్, నెలసరి ఉద్యోగులకు ఆంక్షలు లేకుండా ఇవ్వాలన్నారు. బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాల్సిన ప్రభుత్వాలు 14 సంవత్సరాలుగా వేతనాలు పెంచడం లేదన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కనీస వేతనం జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 15న జరిగే ధర్నాకు బీడీ కార్మికులందరూ హాజరుకావాలని కోరారు. సమావేశంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు గంగమ్మ, తారాబాయి, గణేష్, మారుతి పాల్గొన్నారు.

నేర నియంత్రణకు నిరంతరం కృషి చేయాలి

- ఎస్పీ డీవీ.శ్రీనివాసరావు

నవతెలంగాణ-ఆసిఫాబాద్



సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఇదే సందర్భంలో నేర నియంత్రణకు నిరంతరం కృషి చేయాలని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ నేర విచారణ మరింత సమర్థవంతంగా చేయడంతో పాటు పెండింగ్‌లోని కేసులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు నమోదైన కేసులలో నాన్ గ్రేవ్ కేసులు, గ్రేవ్ కేసుల విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. దొంగతనాల నివారణకు రాత్రిపూట పెట్రోలింగ్ వ్యవస్థను, నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలన్నారు. వర్షాల దృశ్య జిల్లాలో లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పుకు గురయ్యే ప్రాంతాలకు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించాలన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ డీఎస్పీలు సదయ్య, కరుణాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన మహిళ కానిస్టేబుల్ కు సన్మానం

జూన్ 15 నుండి 20 వరకు తమిళనాడులో జరిగిన ఆలిండియా పోలీస్ స్పెషల్ షూటింగ్ పోటీలలో తెలంగాణ పోలీస్ తరపున ఏడవ ర్యాంకు సాధించిన కౌటాల పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుల్ స్రవంతిని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రాష్ట్రంలో జరిగిన పోటీల్లో స్రవంతి రజిత పథకం సాధించిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రం తరపున పాల్గొని ఏడవ ర్యాంకు సాధించడం రాష్ట్రానికే కాకుండా జిల్లాకు కూడా గర్వకారణమన్నారు. కార్యక్రమంలో కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్, కౌటాల సీఐ శాదిక్ పాషా, ఎస్సై మధుకర్, ఆర్ఐ అడ్మిన్ పెద్దయ్య పాల్గొన్నారు.

బావిలో దూకి వృద్ధుడు ఆత్మహత్య

నవతెలంగాణ-కుభీర్

మండలంలోని హల్ద గ్రామానికి చెందిన మీసాలు రాజన్న(80) బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..రాజన్న కొన్ని సంవత్సరాల నుంచి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. ఏడాది కింద భార్య చనిపోయింది. అప్పట్నుంచి ఇంట్లో ఒక్కడే ఉండడంతో మద్యానికి బానిసయ్యాడు. మూడు నెలల క్రితం కంటి ఆపరేషన్ చేసుకున్నాడు. ఒంటరిగా ఉంటూ జీవితం మీద విరక్తి చెంది మంగళవారం మధ్యాహ్నం ఇంటి నుంచి వెళ్లాడు. కుల వృత్తి అయిన వడ్రంగి పని చేసుకోవడానికి వెళుతున్నానని కూతురికి చెప్పి వెళ్లాడు. సాయంత్రం అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో కూతురు చుట్టు పక్కల వెతకగా గ్రామ సమీపంలోని పాడుబడ్డ బావి దగ్గర చెప్పులు, కళ్లద్దాలు గమనించింది. గ్రామస్తులకు సమాచారం అందించడంతో అందరూ వచ్చి చూసేసరికి బావిలో మృతదేహం కనిపించింది. కూతురు ఫిర్యాదు మేరకు ఎస్ఐ రవీందర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్ఐగా సక్రియానాయక్ బాధ్యతలు

నవతెలంగాణ -లోకేశ్వరం

నూతన ఎస్ఐగా సక్రియనాయక్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిబ్బంది, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ రాజురా సర్పంచ్ ముత్తగౌడ్, పాషామియ్యా, తమ్మరాశి గంగాధర్, జిల్కరి సాయి ప్రసాద్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తానన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. మట్కా, గుట్కా, పేకాట, ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తి లేదన్నారు. ఇప్పటి వరకు ఎస్ఐగా పని చేసిన మోహన్‌రావ్ ఉద్యోగ విరమణ పొందగా, ఎస్పీ ఆఫీస్ నుండి సక్రియ నాయక్ బదిలీపై వచ్చారు.

భాష అభివృద్ధిపై అవగాహన

నవతెలంగాణ-మందమర్రి

పీఎం శ్రీ పథకంలో భాగంగా బుధవారం మందమర్రి ఆదర్శ పాఠశాలలో భాష అభివృద్ధి అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సెక్టోరియల్ అధికారి సత్యనారాయణ మూర్తి హాజరై 9, 10వ తరగతి విద్యార్థులకు ఆంగ్ల భాషా పరిజ్ఞానం, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై అవగాహన కల్పించారు. భాష మీద పట్టు ఉండటం, భాషని సరైన సమయంలో సరైన విధంగా ఉపయోగించగలగడం విజయంలో ముఖ్య భూమికని పోషిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయకృష్ణరెడ్డి, అరుణజ్యోతి, ప్రణీత, విజయనిర్మల, శ్రీకాంత్, స్వప్న ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్దుబాటుతో ఉపాధ్యాయుల కొరత తీరుస్తాం

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లాలో ఇటీవల జరిగిన బదిలీల కారణంగా కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఏర్పడిందని అలాంటి చోట్ల రేషనైలేజేషన్ నిబంధన మేరకు సమీప పాఠశాల నుంచి ఉపాధ్యాయులను సర్దుబాటు చేసి చదువులు కుంటుపడకుండా శ్రద్ధ తీసుకుంటామని జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లాలోని ఉన్నత పాఠశాల, కాంప్లెక్స్ హెచ్ఎం, ఎంఈఓలు, ఎంఎస్ఓలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు అంశాలపై దిశ నిర్దేశం చేశారు. ఉపాధ్యాయులు సర్దుబాటు విషయంలో కాంప్లెక్స్ ఉపాధ్యాయ, ప్రధానోపాధ్యాయులు జాగ్రత్తలు తీసుకుని వెంటనే ప్రతిపదలను సిద్ధం చేయాలని ఆదేశించారు. కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు నెలలో తమ పరిదిలోని అన్ని పాఠశాలలు సందర్శించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అన్ని అంశాలను సకాలంలో, సక్రమంగా నిర్వహించి విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా సాగాలని సూచించారు. సమావేశంలో ఏసీజీఈ ఎం.ఉదయ్‌బాబు, కోఆర్డినేటర్లు కటకం మధుకర్, అబిదలీ, డీసీఈబీ కార్యదర్శి వెంకటస్వామి పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-జైపూర్

కొత్త పుంతలు తొక్కుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలతో పాటు విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని జైపూర్ ఎస్ఐ శ్రీధర్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాల విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సైబర్ నేరాలు, విద్యార్థుల ఆత్మహత్యలు, వసతీ గృహాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియాలో వస్తున్న అనేక వైబ్‌సైట్ల ద్వార సైబర్ నేరగాళ్ల నేరాలకు పాల్పడుతున్న తీరును వివరించారు. వీడియో కాల్స్, లోన్ యాప్‌ల పేరుతో జరుగుతున్న మోసాలను విద్యార్థులకు వివరించారు. ఈ క్రమంలో విద్యార్థుల కుటుంబ సభ్యులు ఎంతగా బాధపడుతారో అర్థం చేసుకోవాలని ఎలాంటి సమస్యనైనా ధైర్యంగా ఎదుర్కోవాలి తప్పా ఆత్మహత్యలకు పాల్పడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆశాలకు రూ.26వేల వేతనం ఇవ్వాలి

- సీఐటీయూ మండల కన్వీనర్ లక్ష్మణ్

నవతెలంగాణ-జన్నారం

ఆశా కార్యకర్తలను కార్మికులుగా గుర్తించి రూ.26 వేల వేతనం ఇవ్వాలని, సీఐటీయూ మండల కన్వీనర్ అంబటి లక్ష్మణ్ అన్నారు. మండల ప్రభుత్వ వైద్యులు డా సత్యనారాయణకు, ఆశా కార్యకర్తలతో కలిసి వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ ఎన్ఎంహెచ్ స్కీమును రక్షించాలని ఆశా కార్యకర్తలకు పీఎఫ్ ఈఎస్ఐ వర్తింపజేయాలని కోరారు. ఆశా కార్యకర్తలకు నష్టం కలిగించే పరీక్షలను కేంద్ర ప్రభుత్వం నిర్వహించకూడదన్నారు. ఎన్‌హెచ్ఎం స్కీంకు బడ్జెట్ పెంచాలని, ప్రయివేటీకరణ చేయకూడదన్నారు. ఆశాలకు నష్టం కల్గించే ఎగ్జామ్స్‌ను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకూడదని హెచ్చరించారు. 45వ వినలేసి సిఫారసులు అమలు చేయాలి. ఆశాలను కార్మికులుగా గుర్తింపు, కనీస వేతనం రూ.20,000లు పిఎఫ్, ఈఎస్ఐ తదితర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రతి నెలా రూ.10,000 పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఆశా వర్కర్లకు స్కీమ్ వర్కర్లందరికీ కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలి. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలి. నేషనల్ శానిటైజేషన్ ఫైడ్లెన్ఐ రద్దు చేయాలి. రాష్ట్రంలో 15 రోజుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. కార్యకర్తమంలో ఆశా కార్యకర్తలు నీరజ, సువర్ణ, సీఐటీయూ మండల అధ్యక్షుడు కూకటికారి బుచ్చయ్య పాల్గొన్నారు.

తాండూర్ : కార్మికుల డిమాండ్స్ డే సందర్భంగా సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో బుధవారం తాండూర్ ఐబీ కేంద్రంలో ధర్నా నిర్వహించారు. అక్కడి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి వివిధ శాఖల్లో పనిచేస్తున్న కార్మికుల డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మంచిర్యాల జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడంలో విఫలం చెందాయన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపాలని కోరారు. బొగ్గు బ్లాక్లను వేలం వేయడాన్ని నిలుపుదల చేసి, సింగరేణికి నేరుగా గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. ఆశ వర్కర్లకు పరీక్షలు రద్దు చేసి కనీస వేతనాన్ని అమలు చేయాలని తెలిపారు. అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం, ఐకేపీ, వీఓఏ, వైద్య ఆరోగ్య రంగంతో పాటు వివిధ స్కీముల్లో పనిచేస్తున్న స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో కార్మికులు, పావని, ప్రమీల, సత్యవతి, సీతాబాయి, సుజాత, కరుణ, జయశ్రీ, విజయలక్ష్మి, పూలవతి, శారద, బాలభారతి, సక్కుబాయి, రాజేశ్వరి, సావిత్రి, భాగ్య, లక్ష్మి, భారతి, వేల్పుల శంకర్, బొల్లం రాజేశం పాల్గొన్నారు.





విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్



నవతెలంగాణ-జైపూర్

విద్యారంగంలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నాయకులు ఈదునూరి అభినవ్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి జూలై 11న నిర్వహించ తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో సంవత్సరానికి 14 లక్షల మంది విద్యార్థులు స్కాలర్షిప్ కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారని తెలిపారు. వీరందరికి రూ.3 వేల కోట్లు అవసరమవుతుండగా ఈ స్కాలర్షిపులు 2019 నుండి బకాయిలు పేరుకుపోయాయని అన్నారు. ఇప్పటి వరకు రూ.8,214 కోట్ల స్కాలర్షిపు బకాయిలు రాష్ట్రంలో పేరుకుపోయి ఉన్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రయివేటు యాజమాన్యాలు స్కాలర్షిపులు రాలేదనే పేరుతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఆపై చదువులకు వెల్లలేకపోతున్నారని అన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లల సర్టిఫికెట్ల కోసం అప్పులు చేసి వడ్డీలు చెల్లిస్తున్న దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొందని ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యార్థుల స్కాలర్షిపులు ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఈ నెల 11న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టినందున విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మండల ఉపాధ్యక్షులు అరవింద్‌రెడ్డి, జైపూర్‌మండల నాయకులు సంతోష్, అజయ్, శివగణేష్, అరుంధతి, వైష్ణవి, గంగోత్రి తదితరులు పాల్గొన్నారు.

ఒప్పంద ఉద్యోగులకు మెడికల్ స్క్రీనింగ్ క్యాంపు

నవతెలంగాణ-మందమర్రి

రామకృష్ణాపూర్ ఏరియా ఆస్పత్రి ఆధ్వర్యంలో బుధవారం కేకే ఓసీ ఒప్పంద ఉద్యోగులకు గుండె సంబంధిత వ్యాధుల నిర్ధారణకు మెడికల్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేసే ఒప్పంద కార్మికులకు వైద్య పరీక్షలను నిర్వహించేందుకు యాజమాన్యం నిర్ణయం తీసుకున్నదన్నారు. దీర్ఘకాలిక, ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తగా కార్మికులకు వైద్య పరీక్షలు చేసేందుకు ఏర్పాట్లు చేసిందనీ, ఆరోగ్య సంరక్షణపై అవగాహణ కల్పించే దిశగా ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా అన్ని గనులలో ఆరోగ్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. వయసుతో సంబంధం లేకుండా చాలా మంది గుండెపోటుతో మరణిస్తున్నారన్నారు. మారుతున్న జీవన శైలి, ఆహార అలవాట్లు దీనికి ప్రధాన కారణమన్నారు. స్క్రీనింగ్ క్యాంపులో పరీక్షలు చేయించుకోవడం వల్ల గుండె సంబంధిత సమస్యలు ఉంటే ముందుగానే గుర్తించి ప్రాణహాని నుండి బయట పడవచ్చని ఈ అవకాశాన్ని ఒప్పంద ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపడుతుందని, ఈ మెడికల్ క్యాంపు రెండు రోజులపాటు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెకె ఓసీ ప్రాజెక్ట్ అధికారి రమేష్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ప్రాజెక్టు ఇంజనీర్ సూర్యనారాయణ రాజు, కెకె ఓసీ మేనేజర్ వీరయ్య, ఏరియా హాస్పిటల్ డాక్టర్ రాజ్ కుమార్, సంక్షేమ అధికారి సందీప్, ఉద్యోగులు పాల్గొన్నారు.



డయేరియాపై అవగాహన ర్యాలీ

నవతెలంగాణ-జైపూర్

సీజనల్ వ్యాధుల్లో ఒక్కటైన డయేరియా బారిన పడకుండా తల్లితండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని జైపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ముస్తాఫా అన్నారు. మంచిర్యాల నర్సింగ్ కళశాల విద్యార్థులతో కలిసి బుధవారం సంయుక్తంగా అతిసార, నీళ్ల విరేచనాల నిర్మూలనపై అవగాహణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో కలిసి నర్సింగ్ కళశాల విద్యార్థులు ఆరోగ్య కేంద్రం నుంచి స్థానిక బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానంగా 5 సంవత్సరాల వయస్సు గల చిన్న పిల్లలుకు వచ్చే నీళ్ల విరేచనాల పట్ల తీసుకోవల్సిన చర్యలను వివరించారు. స్టాప్ డయేరియా కార్యక్రమంలో భాగంగా చంటి పిల్ల తల్లులకు డయేరియా నివారించడంలో ఓఆర్ఎస్, జింకు ట్యాబ్లెట్ల ప్రాముఖ్యతను వివరించారు. ఈ విషయమై ఈ నెల 31 వరకు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో అవగాహణ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, కాచి చల్లార్చిన నీటిని తాగడం, వేడి ఆహార పదార్థాలు తీసుకోవడం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ శోభారాణి, ఫార్మసిస్టు చంద్రయ్య పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం



నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని బోరిగాం యుపిఎస్‌లో ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించిన నరేష్, మనోహర్, దేవిదాస్, రాధిక బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వేశ్వర్‌రావు వారిని శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నాగుల నారాయణరెడ్డి, కాంగ్రెస్ నాయకులు వడిగెల అశోక్, పొన్న నరేష్ పాల్గొన్నారు.

నేరడిగొండ : వాంకిడి గ్రామ జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు బదిలీ కావడంతో బుధవారం ప్రధానోపాధ్యాయుడు చక్రపాణి ఆధ్వర్యంలో సన్మానించారు. ఉపాధ్యాయులు ధనలక్ష్మి, అమిత, తానాజీలను శాలువాలతో సత్కరించారు. వారి స్థానాల్లో వచ్చిన వెంకటరమణారెడ్డి, వివేక్, భవాని, అనంతకుమార్, మాధవిలతలను కూడా శాలువాలతో సత్కరించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్ : ఆదిలాబాద్ మండలంలోని బంగారిగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉద్యోగోన్నతిపై ఇతర పాఠశాలకు వెళ్తున్న రత్నప్రభ, సిహెచ్.విలాస్, సిహెచ్. సుజాత, రాజ్‌మోహన్‌లకు ఘన వీడ్కోలు పలికారు. ఉపాధ్యాయులపై పూలు జల్లుతూ వీడ్కోలు పలికి, బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. ప్రధానోపాధ్యాయులు ఎం.అశోక్, కాంప్లెక్స్ హెచ్ఎం. ముజఫర్ హుస్సేన్‌తో కలిసి వారిని శాలువా, పూల బొకేతో ఘనంగా సత్కరించి, వారి సేవలను కొనియాడారు. బదిలీపై వచ్చిన భవానీ ఆనంద్, సుదర్శన్, గంగాదేవి, రాజేశ్వర్‌లను సైతం సత్కరించి స్వాగతం పలికారు.

వనమహోత్సవంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నేరడిగొండ



మండల కేంద్రంలోని కేజీబీవీలో బుధవారం 75వ వన మహోత్సవం సందర్భంగా ఫారెస్ట్ అధికారి గణేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, చెట్లను పెంచడం వల్ల వర్షాలు కురుస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్‌వీర్, ఎంపీఓ లక్ష్మణ్, ఎంఈఓ భూమారెడ్డి, ఎస్ఓ రజిత, ఏపీవో వసంత్, ఏపీఎం ఉత్తంకుమార్, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నానకొసింగ్, పంచాయతీ సెక్రటరీలు, ఈజీఎస్, ఫారెస్ట్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సారంగాపూర్ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎస్సై శ్రీకాంత్ అన్నారు. బుధవారం మండలంలోని ఆడెల్లి పోచమ్మ ఆలయ పరిసరాల్లో మొక్కలు నాటారు. నాటిన మొక్కలను పరిరక్షించి పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సీనియర్ అసిస్టెంట్ రమణరావు, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT ADILABAD
ARB No. 212 / 2024.
BETWEEN:
M/s Shriram Chits India Private Limited Branch: Mancherial
...Disputant.
AND
Shaik Khadhar & 2 Others
...Opponents.
OP.No.4 Ismail Mohmd S/o Mohmd Valiyoddin Aged 50 years, Occ: Office Subordnate Emp.No. 1325133,0/0: MPDO Office Dhahegoan, Kumuram Bheem Asifabad District R/o. H.No.1-7-153,SPM Old Colony, Kagaznagar, kumurambheem Asifabad Dist
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is **posted on 20.07.2024** for your appearance. On that day you have you appear in person at **10-30 A.M.** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
CHIT ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
ADILABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT ADILABAD
ARB/CF.No. 216 / 2024.
BETWEEN:
M/s Shriram Chits India Private Limited Branch: Mancherial
...Disputant.
AND
Laxman Panthangi & 2 Others
...Opponents.
OP.No.3 Banaiah Alakaturi S/o. Bhumaiah aged 46 years, Occ: General Mazdoor, Emp.No. 02361753, 0/0: SCCL Mines, RKP-OC, Mandamarri Area R/o. H.No. 3-14, Andugulapeta, Mandamarri, Mancherial District
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is **posted on 20.07.2024** for your appearance. On that day you have you appear in person at **10-30 A.M.** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
CHIT ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
ADILABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT ADILABAD
ARB No. 202 / 2024.
BETWEEN:
M/s Shriram Chits India Private Limited Branch: Mancherial
..Disputant.
AND
Ravi Ramtenki & 1 Others
...Opponents.
OP.No.1 Ravi Ramtenki S/o Lakshaiah aged 35 years, Occ: Business R/0. H.No. 1-9, Chinna Thimmapur, Bheemini, Komuran Bheem Asifabad District..
OP.NO.2 Chandrakanth Chindam S/o Parandam aged 50 years, Occ: D.O, Shriram chits Mancherial R/o. H.No.17-74/3, Mandamarri, Mancherial.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is **posted on 20.07.2024** for your appearance. On that day you have you appear in person at **10-30 A.M.** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
CHIT ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
ADILABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT ADILABAD
ARB/CF.No. 200 / 2024.
BETWEEN:
M/s Shriram Chits India Private Limited Branch: Mancherial
...Disputant.
AND
Harish Marupaka & 3 Others
...Opponents.
OP.No.2 Sai Ganesh Kotagiri S/o Sudarshanam aged 36 years, Occ: Coal Filler Emp.No. 2373425, 0/0: SCCL Mines, RKP-1A incline, Mandamarri Area. R/o. Q.No.36-G, Pranahitha Colony, Mandamarri, Mancherial Dist.
OP.No.3 Rajam Daineni S/o. Mallaiah aged 58 years, Occ: Support Man Emp.No. 2843250, O/o: SCCL Mines, RK-7 Incline, Srirampur Area. R/o. H.No. 2-78, Sandronipalli, Mandamarri, Mancherial District.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is **posted on 20.07.2024** for your appearance. On that day you have you appear in person at **10-30 A.M.** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
CHIT ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
ADILABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT ADILABAD
ARB/CF.No. 206 / 2024.
BETWEEN:
M/s Shriram Chits India Private Limited Branch: Mancherial
...Disputant.
AND
Sunil Durgam & 3 Others
...Opponents.
OP.No.1 Sunil Durgam S/o Sammaiah aged 37 years, Occ: Agriculture R/o. H.No.1-06, Janda Venkatapur, Nennel Mandal, Mancherial District.
OP.No.2 Sudheer Durgam S/o Sammaiah aged 30 years, Occ: Support Man Emp. No. 02938178, O/o: SCCL Mines, IK-1A Incline, Srirampur Area. R/o. H.No.1-06, Janda Venkatapur, Nennel Mandal, Mancherial District
OP.NO.3 Shashi Kumar Sugunakar S/o Mondaiah Aged 32 years, Occ: Police Constable-1015, Emp.No. 2013013313, 0/0: PS Madaram, R/o. H.No. 1-72, Choutapalli, Tandur Mandal Mancherial District
OP.No.4 Sujatha Gogu W/o Rajam aged 52 years, Occ: Staff Nurse Emp.No. 02644232, 0/0: SCCL Mines, Area Haspital, Mandamarri Area. R/o. Q.No.HD-81, Pranahitha Colony, Mandamarri, Mancherial Dist
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is **posted on 20.07.2024** for your appearance. On that day you have you appear in person at **10-30 A.M.** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
CHIT ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
ADILABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT ADILABAD
ARB/CF.No. 209 / 2024.
BETWEEN:
M/s Shriram Chits India Private Limited Branch: Mancherial
... Disputant.
AND
Sunil Durgam & 3 Others
...Opponents.
OP.No.1 Sunil Durgam S/o Sammaiah aged 37 years, Occ: Agriculture R/0. H.No.1-06, Janda Venkatapur, Nennel Mandal, Mancherial District.
OP.NO.2 Sujatha Gogu W/o Rajam aged 52 years, Occ: Staff Nurse Emp.No. 02644232, 0/0: SCCL Mines, Area Haspital, Mandamarri Area. R/o. Q.No.HD-81, Pranahitha Colony, Mandamarri, Mancherial Dist.
OP.NO.3 Prabhakar Kolluri S/o. Anjaiah aged 31 years, Occ: General Mazdoor Emp.No. 01243423, /o: SCCL Mines, Vakilpalli Mine, Ramagundam- II Area. R/o. H.No.ST2-1743, 8-Incline Colony, godavarikhani, Peddapalli Dist
OP.No.4 Shashi Kumar Sugunakar S/o Mondaiah Aged 32 years, Occ: Police Constable-1015, Emp.No. 2013013313, O/o: PS Madaram, R/o. H.No. 1-72, Choutapalli, Tandur Mandal Mancherial District.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is **posted on 20.07.2024** for your appearance. On that day you have you appear in person at **10-30 A.M.** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
CHIT ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
ADILABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT ADILABAD
ARB/CF.No. 211 / 2024.
BETWEEN:
M/s Shriram Chits India Private Limited Branch: Mancherial
...Disputant.
AND
Laxmaram Kodapa & 3 Others
...Opponents.
OP.No.1 Laxmaram Kodapa S/o Bojju aged 62 years, Occ: SGT Emp.No. 13333960, 0/0: Govt Ashram High school, Malkepally, Kasipeta Mandal, Mancherial Dist. R/o. H.No.12-597/1/1,Hamali Wada, Mancherial.
OP.NO.2 Gowrubai Naitham D/o Ramu aged 60 years, Occ: Head Master Emp.No.13333948, O/o: Govt Ashram High school, Malkepally, Kasipeta Mandal, Mancherial Dist. R/o. H.No.2-19, Regulaguda, Kasipeta, Mancherial
OP.NO.3 Yashoda Naitham D/o. Muthu aged 58 years, Occ: SGT Emp.No. 13333940, 0/0: Govt Ashram High school, Malkepally, Kasipeta Mandal, Mancherial Dist R/o.H.No.07-79/2, Muthyam Pally, Kasipeta Mandal, Mancherial
OP.No.4 Shyam Rao Madavi S/o Chandu Aged 56 years, Occ: SA, Emp.No.13333946, 0/o: Govt Ashram High school, Kawal, Jannaram Mandal, Mancherial Dist. H.No. 1-83, R/o. Ginnedari, Thiryani,, Mancherial Pin Code 504301.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is **posted on 20.07.2024** for your appearance. On that day you have you appear in person at **10-30 A.M.** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
CHIT ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
ADILABAD